E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ
డిజిటల్ పత్రిక




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 135 (కాంప్లిమెంటరీ కాపీ) 10-3-2024 పేజీలు : 12

Digital Edition



### బైరామల్ గూడ ఫ్లైఓవర్‌ని ప్రారంభం.. అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న సీఎం

హైదరాబాద్: ఎల్బీనగర్ వాసులు ఏళ్లుగా ఎదురుచూస్తున్న బైరామల్ గూడ మల్టీలెవల్ ఫ్లైఓవర్ శనివారం వినియోగంలోకి వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మంత్రులు శ్రీధర్ బాబు, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ తదితరులు ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.
అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగిస్తామని.. ఇందులో రాజీపడబోమని సీఎం అన్నారు. వివరాలు 2లో



### టాటా గ్రూప్ కంపెనీతో
## తెలంగాణ ప్రభుత్వం కీలక ఒప్పందం..

తెలంగాణ ప్రభుత్వం ప్రముఖ టాటా గ్రూప్ కంపెనీతో కీలక ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలోని 65 ఐటీఐ కాలేజీలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల (స్కిల్లింగ్ సెంటర్లు) ఏర్పాటుకు టాటా కంపెనీ, ప్రభుత్వానికి మధ్య అగ్రిమెంట్ కుదిరింది. ఒప్పందానికి సంబంధించిన ఎంవోయూ పత్రాలపై అధికారులు సంతకాలు చేశారు. ఈ అగ్రిమెంట్ మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీ అప్ గ్రేడ్ చేయనుంది. వివరాలు 2లో



### ఈ నెల 17 లేదా 18న టీడీపీ-జనసేన-బీజేపీ భారీ సభ...
## హాజరుకానున్న ప్రధాని మోదీ!

టీడీపీ-జనసేన-బీజేపీ మధ్య పొత్తు ఖరారు
ఢిల్లీ నుంచి టీడీపీ నేతలతో మాట్లాడిన చంద్రబాబు
భారీ బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని సూచన

మోదీ హాజరయ్యే ఈ సభకు అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేయాలని నిర్దేశం
ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య పొత్తు ఖరారైంది. సీట్ల పంపకం ఒక్కటే మిగిలుంది. దీనిపై టీడీపీ అధినేత చంద్రబాబు ఢిల్లీ నుంచి ఏపీ నేతలతో మాట్లాడారు. పొత్తు కుదిరిందని, సీట్ల సర్దుబాటుపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని వెల్లడించారు. జనసేన, బీజేపీలకు 30 అసెంబ్లీ స్థానాలు, 8 పార్లమెంటు స్థానాలు ఇస్తున్నామని సూచనప్రాయంగా తెలిపారు. వివరాలు 2లో




### వారికి మాత్రమే ఇస్తాం...
## రైతుబంధుపై మల్లు భట్టి విక్రమార్క కీలక ప్రకటన

కొండలు, గుట్టలు, రోడ్లకు తాము రైతుబంధు ఇవ్వకూడదని నిర్ణయించుకున్నామని వెల్లడిప్రస్తుతం 4 ఎకరాల లోపు ఉన్న వారికి రైతు బంధు ఇస్తున్నామన్న మల్లు భట్టి
త్వరలో 5 ఎకరాల లోపు ఉన్న వారికి ఇస్తామని స్పష్టీకరణ
వ్యవసాయం చేసే వారికే రైతుబంధు ఇస్తామన్న మల్లు భట్టి
విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి
రైతుబంధుకు సంబంధించి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. కొండలు, గుట్టలు, రోడ్లకు తాము రైతుబంధు ఇవ్వకూడదని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రస్తుతం రైతుబంధును పాత డేటా ప్రకారమే ఇస్తున్నట్లు తెలిపారు.



## టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు కుదిరింది..

అమరావతి: ఏపీ రాజకీయాల్లో గత కొంతకాలంగా ఎదురుచూస్తున్న పరిణామం నేడు వాస్తవరూపం దాల్చింది. టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య పొత్తు కుదిరింది. గత మూడ్రోజులుగా ఢిల్లీలో మకాం వేసిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ పొత్తుకు బీజేపీ అగ్రనాయకత్వాన్ని ఒప్పించారు. వివరాలు 2లో




### ఆర్టీసీ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ఇస్తామన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జూన్ 1వ తేదీ నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలవుతుందని వెల్లడికొత్త పీఆర్సీతో ఆర్టీసీపై ఏడాదికి రూ.418 కోట్లకు పైగా అదనపు భారం పడనుందని వెల్లడి 2లో

### కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ పదవికి అరుణ్ గోయల్ రాజీనామా



రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
మరో మూడేళ్ల పదవీకాలం ఉండగానే... సార్వత్రిక ఎన్నికలకు ముందు రాజీనామా
గోయల్ 1985 బ్యాచ్ ఐఏఎస్ అధికారి
కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ పదవికి అరుణ్ గోయల్ శనివారం రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. ఆయన పదవీ కాలం మరో మూడేళ్లు ఉండగానే... అదీ సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ వెలువడడానికి కొన్నిరోజుల ముందు రాజీనామా చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.
తాజా రాజీనామా అనంతరం, ఇప్పటికే ఓ వెకెన్సీ ఉన్న కేంద్ర ఎన్నికల సంఘంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాత్రమే మిగిలారు. లోక్ సభ ఎన్నికల తేదీలను వచ్చే వారం ప్రకటించే అవకాశముంది. గోయల్ 1985 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. 2022 నవంబర్ 18న ఆయన వీఆర్ఎస్ తీసుకున్నారు. ఆ తర్వాత ఎన్నికల కమిషనర్‌గా నియమితులయ్యారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ వచ్చే ఏడాది పదవీ విరమణ చేయనుండగా, ఆయన స్థానంలో అరుణ్ గోయల్ నియమితులయ్యే అవకాశం ఉన్నప్పటికీ, అకస్మాత్తుగా రాజీనామా చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది.



## బిజెపి టార్గెట్ క్లియర్!:ఈసారి గురితప్పొద్దు

బీజేపీ సెకండ్ లిస్ట్‌పై పెరుగుతున్న ఉత్కంఠ
మలివిడత కోసం పార్టీ హైకమాండ్ సన్నాహాలు
మార్చి 11న విడుదలయ్యే అవకాశం
రెండో జాబితాలో తెలంగాణకు ప్రయారిటీ
అయిదు ఎంపీ స్థానాలకు అభ్యర్థుల ప్రకటన
మహబూబాబాద్ అభ్యర్థిగా మాజీ ఎంపీ సీతారాంనాయక్?
ఖమ్మం అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు
మహబూబ్‌నగర్ నుంచి బరిలో డీకే అరుణ
ఆదిలాబాద్ నుంచి ఎంపీ సోయం లేదా మాజీ ఎంపీ నగేష్‌కు చాన్స్
మెదక్ నుంచి రఘునందన్‌రావు లేదా అంజిరెడ్డికి అవకాశం
ఇద్దరిలో ఎవరికో ఒకరికి దక్కనున్న టికెట్ 2లో
హైదరాబాద్, : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లు సాధించాలని బీజేపీ తహతహలాడుతోంది.

# ఆరు ఖాయం! కమలంతో సైకిల్ , గ్లాస్ పయనం ..

**బీజేపీ హైకమాండ్‌తో బాబు, పవన్ భేటీ**
**కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాతో చర్చలు**
**లోక్‌సభకు 6, అసెంబ్లీకి 6 స్థానాల్లో పోటీ**
**లోక్‌సభ సీటు తగ్గించుకున్న జనసేన**
**రెండు స్థానాల్లోనే పోటీకి సై**
**ఇవ్వాలో, రేపో ఫైనల్ ప్రకటన ఉండే చాన్స్**



విజయవాడ (ప్రతినిధి) : కేంద్రంలో 370 మంది ఎంపీలతో మోదీ సర్కారు హ్యాట్రిక్ సాధించాలి. రికార్డు సృష్టించాలి. ఏపీలో టీడీపీ ఎట్టి పరిస్థితిలోనూ అధికారంలోకి రావాలి. లేకుంటే వైసీపీ పాలనలో కనీసం గోడ కుర్చీకి అవకాశం ఉండదు. అందుకే జనసేనతో జట్టుకట్టినా.. కేంద్రంలో బీజేపీ బలగమూ టీడీపీకి అత్యవసరమే. ఈ స్థితిలో బీజేపీతో పొత్తు ఖాయం చేసుకున్నా సీట్ల సర్దుబాటు వ్యవహారంలోనే బేరసారాలు కుదరక అటు టీడీపీ, ఇటు జనసేన సైతం ఉక్కిరిబిక్కిరి కాగా.. ఎట్టకేలకూ త్రిముఖ పార్టీ మధ్య సయోధ్య కుదిరింది. ఎవరికి ఎన్ని సీట్లు అనే విషయాన్ని అధికారికంగా ప్రకటించటమే ఆలస్యం.

**లెక్క కుదిరినట్టే.. ఇక ప్రకటనే**

ఢిల్లీ వేదికగాబీజేపీ టీడీపీ మధ్య సీట్ల సర్దుబాటుచర్చలు ఓ కొలిక్కి వచ్చినట్టే. గత రెండు రోజులుగా బీజేపీ అగ్రనాయకులు అమిత్ షా, జేపీ నడ్డాతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సుదీర్ఘ చర్చలు.., జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మధ్యవర్తిత్వంలో కూటమి మధ్య ఒప్పందం ఓ దారికి వచ్చిందని ఢిల్లీ వర్గాల సమాచారం. ఇప్పటి వరకూ బీజేపీ 10 ఎంపీ సీట్లు కోసం పట్టుపట్టగా..ఇప్పటికే జనసేనకు 3 ఎంపీ సీట్లు ఇచ్చిన చంద్రబాబు .బీజేపీకి 6 స్థానాలు ఇచ్చేందుకు తలూపారు. బీజేపీ మాత్రం 10ఎంపీ సీట్ల కోసం ఒత్తిడి చేసింది. ఈ సమయంలో బిజెపికి ఆరు అసెంబ్లీ, ఆరు లోక్ సభ సీట్లు ఇచ్చేందుకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇదే సమయంలో జనసేనకు ఒక ఎంపి సీటుకు కత్తెర పడింది.. ముందు మూడు లోక్ సభ సీట్లు కేటాయించిన టిడిపి తాజాగా రెండు సీట్లు ఇచ్చింది%ా

**కుదిరిన సయోధ్య**

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ%--%జనసేన, బీజేపీ పార్టీల మధ్య పొత్తు కుదిరింది. శనివారం కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చర్చలు జరిపారు. టీడీపీ %--% జనసేన %--% బీజేపీ పొత్తుపై ఒకట్రెండు రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. అయితే.. పొత్తులో భాగంగా బీజేపీ 6 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయనుంది. జనసేన 2 స్థానాల్లో బరిలో దిగనున్నట్లు సమాచారం. ఇక మిగిలిన 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పోటీ చేయనుంది. 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసేన 24 నియోజకవర్గాల్లో పోటీ చేస్తుందని ఇప్పటికే పవన్ కల్యాన్, చంద్రబాబు కలిసి ప్రకటించారు.

**బీజేపీ పొత్తుతో..**

తాజాగా బీజేపీతో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేసే అవకాశం ఉంది. మిగిలిన 145 స్థానాల్లో టీడీపీనే బరిలో దిగనుంది. ఇక బీజేపీ అనకాపల్లి, నర్సాపురం, అరకు లేదా హిందూపురం, రాజంపేట్, రాజమండ్రి, ఏలూరు లోక్ సభ స్థానాలపై దృష్టిపెట్టింది. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో 370 సీట్లు కైవసం చేసుకునే దిశగా బీజేపీ అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆయా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలతో బీజేపీ పొత్తులు కుదుర్చుకుంటోంది .

**అమిత్‌షాతో బాబు, పవన్ చర్చలు..**

బీజేపీ కీలక నేత అమిత్ షాతో సుమారు 50 నిమిషాల పాటు ఏపీ రాజకీయాలపై చంద్రబాబు, పవన్ చర్చించారు. ఈ చర్చల సందర్భంగా ఎన్డీఏలోకి టీడీపీని బీజేపీ ఆహ్వానించినట్లు సమాచారం. త్వరలో జరగబోయే ఎన్డీఏ భేటీకి టీడీపీ హాజరయ్యే అవకాశం ఉంది. ఏపీ అభివృద్ధి కోసం కేంద్రం సహకారం అవసరమని టీడీపీ భావిస్తోంది. ఏపీ, దేశ ప్రయోజనాల కోసం కలిసి పని చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

**కాకినాడ బరిలో పవన్ కల్యాణ్**

ఢిల్లీలో టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య సీట్ల సర్దుబాటు ఒప్పందం అనంతరం జనసేన, బీజేపీ అభ్యర్థులు ఏయే స్థానాల్లో పోటీ చేస్తారో అంచనా వచ్చింది. ఇప్పుడీ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఇప్పటి వరకూ ఏ అసెంబ్లీ స్థానంలో పోటీ చేస్తారో ప్రకటించక పోవటంతో.. కాకినాడ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తారని కొత్త జాబితాలో ఆయన పేరు ప్రచారంలోకి వచ్చింది. బీజేపీ, జనసేన నుంచి ఎంపీ అభ్యర్థులుగా ఈ జాబితా సమాచారం ప్రకారం, కాకినాడ ఎంపీ స్థానంలో పవణ్ కళ్యాణ్ , మచిలీ పట్నంలో వల్లభనేని బాలశౌరి జన సేన నుంచి పోటీ చేయనున్నారు. రాజంపేట నుంచి కిరణ్ కుమార్ రెడ్డి, రాజమండ్రి నుంచి పురందరేశ్వరి, ఏలూరు నుంచి సుజనా చౌదరి, నరసాపురం నుంచి రఘురామ కృష్ణరాజు, అనకాపల్లి నుంచి సీఎం రమేశ్ బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేస్తారని ప్రచారంలో ఉంది. ఇక%ా%హిందూపురం లేదా అరుకు విషయంలో ఇంకా స్పష్టత రాలేదు.

# ఈ నెల 17 లేదా 18న టీడీపీ-జనసేన-బీజేపీ భారీ సభ... హాజరుకానున్న ప్రధాని మోదీ!

టీడీపీ-జనసేన-బీజేపీ మధ్య పొత్తు ఖరారు
ఢిల్లీ నుంచి టీడీపీ నేతలతో మాట్లాడిన చంద్రబాబు
భారీ బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని సూచన
మోదీ హాజరయ్యే ఈ సభకు అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేయాలని నిర్దేశం

ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య పొత్తు ఖరారైంది. సీట్ల పంపకం ఒక్కటే మిగిలుంది. దీనిపై టీడీపీ అధినేత చంద్రబాబు ఢిల్లీ నుంచి ఏపీ నేతలతో మాట్లాడారు. పొత్తు కుదిరిందని, సీట్ల సర్దుబాటుపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని వెల్లడించారు. జనసేన, బీజేపీలకు 30 అసెంబ్లీ స్థానాలు, 8 పార్లమెంటు స్థానాలు ఇస్తున్నామని సూచనప్రాయంగా తెలిపారు.

పొత్తు కుదిరిన నేపథ్యంలో, ఈ నెల 17 లేదా 18న భారీ బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని టీడీపీ నేతలకు చంద్రబాబు నిర్దేశించారు. మూడు పార్టీలు కలిసి నిర్వహించే ఈ సభకు ప్రధాని నరేంద్ర మోదీ కూడా వస్తారని వివరించారు. ప్రధాని మోదీ పాల్గొనే ఈ సభకు అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేయాలని టీడీపీ నేతలకు సూచించారు.

## వారికి మాత్రమే ఇస్తాం...

# రైతుబంధుపై మల్లు భట్టి విక్రమార్క కీలక ప్రకటన

**కొండలు, గుట్టలు, రోడ్లకు తాము రైతుబంధు ఇవ్వకూడదని నిర్ణయించుకున్నామని వెల్లడిప్రస్తుతం 4 ఎకరాల లోపు ఉన్న వారికి రైతు బంధు ఇస్తున్నామన్న మల్లు భట్టి**
**త్వరలో 5 ఎకరాల లోపు ఉన్న వారికి ఇస్తామని స్పష్టీకరణ**
**వ్యవసాయం చేసే వారికే రైతుబంధు ఇస్తామన్న మల్లు భట్టి**
**విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి**

రైతుబంధుకు సంబంధించి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. కొండలు, గుట్టలు, రోడ్లకు తాము రైతుబంధు ఇవ్వకూడదని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రస్తుతం రైతుబంధును పాత డేటా ప్రకారమే ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 4 ఎకరాల లోపు ఉన్న వారికి రైతు బంధు ఇస్తున్నామని... త్వరలో 5 ఎకరాల లోపు ఉన్న వారికి ఇస్తామన్నారు. వ్యవసాయం చేసే వారికే రైతుబంధు ఇస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ పంపులకు మీటర్లు పెట్టేది లేదన్నారు.

రాష్ట్రంలో ప్రతి మహిళను మహాలక్ష్మిగా భావించి గౌరవిస్తున్నామన్నారు. స్వయం సహాయక బృందాలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఈ నెల 11వ తేదీన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. 12వ తేదీ నుంచి ఇందిరా క్రాంతి పేరుతో మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చే పథకాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. కాళేశ్వరం, కొన్ని విద్యుత్ ప్రాజెక్టులను తాము నిరర్థక ఆస్తులుగా వదిలేయమని వెల్లడించారు. గృహలక్ష్మిపై కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**విద్యుత్ ఛార్జీలు పెంచబోం**

విద్యుత్ ఛార్జీలు కూడా పెంచబోమని హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే ఇప్పుడు ఎక్కువ విద్యుత్ వినియోగం జరుగుతున్నా తాము ఇస్తున్నామన్నారు. మరింత కరెంట్ వినియోగం పెరిగినా తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఏప్రిల్, మే నెలల్లో 16వేల మెగావాట్ల విద్యుత్ సరఫరాకు కూడా సిద్ధమన్నారు. త్వరలో విద్యుత్ పాలసీని తీసుకు వస్తామని తెలిపారు. విద్యుత్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. సోలార్ విద్యుత్‌ను ఎలా వినియోగించుకోవాలనే దానిపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. గృహలక్ష్మి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 40,33,702 జీరో బిల్లులు ఇచ్చామన్నారు.

# టాటా గ్రూప్ కంపెనీతో తెలంగాణ ప్రభుత్వం కీలక ఒప్పందం..

తెలంగాణ ప్రభుత్వం ప్రముఖ టాటా గ్రూప్ కంపెనీతో కీలక ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలోని 65 ఐటీఐ కాలేజీలలో అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాల (స్కిల్లింగ్ సెంటర్లు) ఏర్పాటుకు టాటా కంపెనీ, ప్రభుత్వానికి మధ్య అగ్రిమెంట్ కుదిరింది.

ఒప్పందానికి సంబంధించిన ఎంవోయూ పత్రాలపై అధికారులు సంతకాలు చేశారు. ఈ అగ్రిమెంట్ మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీ అప్ గ్రేడ్ చేయనుంది.

%ప్రభుత్వ భాగస్వామ్యంతో చేపడుతున్న ఈ ప్రాజెక్ట్ కింద 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులతో పాటు నైపుణ్యాల మధ్య అంతరాన్ని తగ్గించే బ్రిడ్జి కోర్సుల నిర్వహణను టాటా టెక్నాలజీస్ అందించనుంది. 2024-25 విద్యాసంవత్సరం నుంచే ఈ ప్రాజెక్టు అమలుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కాగా, శనివారం సచివాలయంలో టాటా టెక్నాలజీస్?ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# త్వరపడండి! మిగిలింది ఆరు రోజులే.. ఆధార్‌ను త్వరగా అప్‌డేట్ చేసుకోండి!

**ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు ఈ నెల 14 వరకు గడువు**
**ఆ తర్వాత డబ్బులిచ్చి చేసుకోవాల్సిందే**
**యూఐడీఏఐ అధికారిక వెబ్‌సైట్‌కి వెళ్లడం**
**ద్వారా కావాల్సిన మార్పులు చేసుకొనే వెసులుబాటు**
**మార్పులు ధ్రువీకరించే పత్రాల అప్‌లోడ్ తప్పనిసరి**

ఆధార్‌ను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు మరో ఆరు రోజుల్లో అంటే ఈ నెల 14తో ముగియనుంది. ఇప్పటికీ తమ ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోనివారు త్వరగా ఆ పనేదో పూర్తిచేయకుంటే తర్వాత డబ్బులు చెల్లించి అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆఫ్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకోవాలనుకునేవారు సమీపంలోని ఆధార్ సెంటర్‌కు వెళ్లి అవసరమైన డాక్యుమెంట్స్ ఇచ్చి అప్‌డేట్ చేసుకోవచ్చు. ఇందుకు వారు రూ. 50 వరకు వసూలు చేసే అవకాశం ఉంది. అదే ఆన్‌లైన్‌లో అయితే ఉచితంగా చేసుకోవచ్చు. అదెలాగో ఇప్పుడు చూద్దాం.

ఆధార్ అప్‌డేషన్ కోసం తొలుత ఆధార్ అధికారిక వెబ్‌సైట్ /కు వెళ్లాలి. మన ఆధార్ నంబర్, క్యాప్చా నమోదు చేసి సెండ్ ఓటీపీపై క్లిక్ చేయాలి. ఆ తర్వాత మన ఫోన్ నంబరుకు వచ్చిన ఓటీపీని నమోదు చేస్తే అప్ డేషన్‌కు సైట్ సిద్ధమవుతుంది. అప్‌డేట్ డొమోగ్రాఫిక్స్ డేటా ఎంచుకుని మనం ఏమేం అప్‌డేట్ చేయాలనుకుంటున్నామో ఆ వివరాలు ఇవ్వాలి. ఆ తర్వాత ప్రొసీడ్‌పై క్లిక్ చేయాల్సి ఉంటుంది. అయితే, మనం అప్‌డేట్ చేసే సమాచారాన్ని ధ్రువీకరించే పత్రాలను అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది.

నమోదు చేసిన వివరాలు సరిగ్గా ఉన్నాయో, లేదో మరోసారి చెక్ చేసుకుని ఆ తర్వాత చేంజ్ రిక్వెస్ట్‌పై క్లిక్ చేస్తే సరి. ఫామ్ సబ్మిట్ అయిపోతుంది. మార్పులు ఎంతవరకు వచ్చాయో తెలుసుకునేందుకు అప్‌డేట్ చేసినప్పుడు వచ్చిన అప్‌డేట్ అభ్యర్థన సంఖ్య (యూఆర్ఎన్)ను ఎంటర్ చేయడం ద్వారా మన అప్లికేషన్ ఏ దశలో ఉందో తెలుసుకోవచ్చు.

# బిజెపి టార్గెట్ క్లియర్!:ఈసారి గురితప్పొద్దు

**బీజేపీ సెకండ్ లిస్ట్‌పై పెరుగుతున్న ఉత్కంఠ**
**మలివిడత కోసం పార్టీ హైకమాండ్ సన్నాహాలు**
**మార్చి 11న విడుదలయ్యే అవకాశం**
**రెండో జాబితాలో తెలంగాణకు ప్రయారిటీ**
**అయిదు ఎంపీ స్థానాలకు అభ్యర్థుల ప్రకటన**
**మహబూబాబాద్ అభ్యర్థిగా మాజీ ఎంపీ సీతారాంనాయక్?**
**ఖమ్మం అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు**
**మహబూబ్‌నగర్ నుంచి బరిలో డీకే అరుణ**
**ఆదిలాబాద్ నుంచి ఎంపీ సోయం లేదా మాజీ ఎంపీ నగేష్‌కు చాన్స్**
**మెదక్ నుంచి రఘునందన్‌రావు లేదా అంజిరెడ్డికి అవకాశం**
**ఇద్దరిలో ఎవరికో ఒకరికి దక్కనున్న టికెట్**

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లు సాధించాలని బీజేపీ తహతహలాడుతోంది. ప్రధాని మోదీ నేతృత్వంలో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ఉంది. ఈ క్రమంలో ఆ దిశగా తెలంగాణలోని 17 ఎంపీ స్థానాల్లో గెలవడమే ప్రధాన టార్గెట్‌గా దూకుడు పెంచుతోంది. ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ కంటే ముందే రాష్ట్రంలోని 9 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి జోరుమీదుంది బీజేపీ. అదే ఊపులో విజయసంకల్ప యాత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచార నగారాను కూడా మోగించింది. ఇక.. ప్రధాని మోదీ స్వయంగా రెండు రోజులు రాష్ట్రంలో పర్యటించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఇక.. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు ఇప్పటికే 9 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా.. మిగిలిన 8 స్థానాలకూ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. ఈ నెల 10న జరగబోయే బీజేపీ జాతీయ ఎన్నికల కమిటీ భేటీలో రెండో జాబితా అభ్యర్థులపై చర్చించనున్నారు. లోక్‌సభ ఎన్నికలకు ఈ నెల 13 కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీనికంటే ముందే అభ్యర్థులను ప్రకటించాలని పార్టీ హైకమాండ్ సన్నాహాలు చేస్తోంది.

**తెలంగాణ నుంచి ఐదుగురు..!**

రెండో జాబితాలో తెలంగాణ నుంచి ఐదుగురిని బీజేపీ ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మిగతా నాలుగు స్థానాలను మార్చి చివరి వారంలో ప్రకటించే అవకాశం ఉంది. మహబూబాబాద్ అభ్యర్థిగా మాజీ ఎంపీ సీతారాంనాయక్, ఖమ్మం నుంచి జలగం వెంకట్రావు, మెదక్ నుంచి రఘునందన్ రావు లేదా గోదావరి అంజిరెడ్డి, మహబూబ్ నగర్ నుంచి డీకే అరుణ, ఆదిలాబాద్ నుంచి సోయం బాపూరావు కానీ, మాజీ ఎంపీ నగేష్‌ను కానీ ప్రకటించే అవకాశం ఉంది. నల్గొండ రేసులో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తప్పుకోవడంతో రామరాజు యాదవ్, రంజిత్ యాదవ్, గొంగిడి మనోహర్‌రెడ్డి, గోలి మధుసూధన్‌రెడ్డి పోటీ పడుతున్నారు. ఇక.. మెదక్ టికెట్ కోసం మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు, గోదావరి అంజిరెడ్డి రేసులో ఉన్నారు.

**మరోసారి భేటీ కానున్న లీడర్లు**

రెండు, మూడు రోజుల్లో మరోమారు బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం ఢిల్లీలో జరిగే అవకాశం ఉంది. ఈ సమావేశం తర్వాత 11వ తేదీన బీజేపీ మలివిడత అభ్యర్థుల జాబితా విడుదల కానున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం వరంగల్, నల్లగొండ, మహబూబాబాద్, ఖమ్మం, పెద్దపల్లి, మెదక్, మహబూబ్‌నగర్ స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. రెండో విడత అభ్యర్థుల జాబితా ప్రకటనలోపు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లోని బలమైన నేతలను బీజేపీలో చేర్చుకునే ప్రక్రియను కూడా ఆ పార్టీ ముగింపుదశకు తీసుకువచ్చినట్టు చర్చ జరుగుతోంది. లోక్?సభ అభ్యర్థుల ప్రకటనను వీలైనంత త్వరగా ముగించి పూర్తిస్థాయిలో ప్రచారంపై దృష్టి పెట్టాలన్నది పార్టీ నాయకత్వం వ్యూహంగా తెలుస్తోంది.

**సీతారాంనాయక్‌తో కిషన్‌రెడ్డి భేటీకి ప్రాధాన్యం**

సార్వత్రిక ఎన్నికల వేళ బీఆర్ఎస్ మాజీ ఎంపీ సీతారాంనాయక్‌తో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రె డ్డి భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లు సాధించి మరోమారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ఉన్న బీజేపీ.. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ అసంతృప్త నేతలపై కన్నేసింది. ఈ క్రమంలోనే సీతారాంనాయక్‌ను కిషన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీలో చేరాలని ఆహ్వానించారు. సీతారాంనాయక్ బీజేపీలో చేరడం దాదాపు ఖాయమైపోయిందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# బైరామల్ గూడ ఫ్లైఓవర్‌ని ప్రారంభం.. అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న సీఎం

హైదరాబాద్: ఎల్బీనగర్ వాసులు ఏళ్లుగా ఎదురుచూస్తున్న బైరామల్ గూడ మల్టీలెవల్ ఫ్లైఓవర్ శనివారం వినియోగంలోకి వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి(తో కలిసి మంత్రులు శ్రీధర్ బాబు, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ తదితరులు ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగిస్తామని.. ఇందులో రాజీపడబోమని సీఎం అన్నారు.

"రూ.50 వేల కోట్లతో మూసీనదిని ఆధునికీకరిస్తాం. శంషాబాద్ నిర్మించింది కాంగ్రెస్ పార్టీనే. రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం" అని ఆయన స్పష్టం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు తాగునీరు తెచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని చెప్పారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్, ఓఆర్ఆర్ తదితర పనులన్నీ కాంగ్రెస్ హయాంలోనే పూర్తయ్యాయని పేర్కొన్నారు.

**ఛానల్ ఫాలో అవ్వండి**

**రేవంత్‌ని వ్యక్తిగతంగా కలుస్తా..**

నియోజకవర్గ అభివృద్ధి కోసం త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా కలుస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. రేవంత్‌ని మల్కాజ్‌గిరి ఎంపీగా ఎల్బీనగర్ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని.. ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యమంత్రి




సహకరించాలని ఆయన కోరారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

**ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ఇస్తామన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
**జూన్ 1వ తేదీ నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలవుతుందని వెల్లడి**
**కొత్త పీఆర్సీతో ఆర్టీసీపై ఏడాదికి రూ.418 కోట్లకు పైగా అదనపు భారం పడనుందని వెల్లడి**

ఆర్టీసీ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ఇస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆయన శనివారం బస్ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... జూన్ 1వ తేదీ నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలవుతుందని వెల్లడించారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం కొన్ని నిర్ణయాలు తీసుకోవాలని చూస్తున్నట్లు తెలిపారు. 2017లో నాటి ప్రభుత్వం 16 శాతం పీఆర్సీ ఇచ్చిందని... మళ్లీ ఇవ్వలేదని గుర్తు చేశారు. అందుకే ఈసారి 21 శాతం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు.

కొత్త పీఆర్సీతో ఆర్టీసీపై నెలకు రూ.35 కోట్లు... ఏడాదికి రూ.418 కోట్లకు పైగా అదనపు భారం పడుతుందన్నారు. ఈ నిర్ణయంతో తెలంగాణ ఆర్టీసీలోని 53 వేలకు పైగా ఉద్యోగులు ప్రయోజనం పొందనున్నారు. పొన్నం ఇంకా మాట్లాడుతూ... తమ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహాలక్ష్మి పథకం అమలు చేశామన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ఈ పథకం విజయవంతంగా సాగుతోందన్నారు.

# గోవింద నామస్మరణతో భక్తుల పూజలు



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

ఆదిశేలాక్షేత్రం హరిహరాదుల కొలువైన మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఉదయం దేవాలయాలలో అభిషేకాలు పంచామృతాభిషేకం అలంకార సేవ మహా మంగళహారతి తీర్థప్రసాద వితరణ జరిగింది. దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాలయానికి వచ్చిన భక్తాదులకు దేవస్థానం తరపున అన్నదాన సంతర్పణ పూజలు చేసి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రహ్లాద రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేవాలయం దర్శించుకుని స్వామివారి కరుణాకటాక్షాలకు పాత్రులు కావాలని తెలిపారు. దేవాలయ అభివృద్ధి రోజురోజుకు భక్తుల సహాయ సహకారాలతో అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. భక్తి మార్గంలో సిసి రోడ్లు వేయించడం ద్వారా దేవాలయానికి మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జోషి రవి, చంద్రశేఖర రావు, బాబు రావు,అశోక్ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పంచముఖ లింగేశ్వర స్వామి రథోత్సవం - రాయికల్



ప్రజా గుంతక న్యూస్ రాయికల్

రాయికల్ మండలంలోని అతి పురాతనమైన శ్రీ పంచముఖ లింగేశ్వర స్వామి (త్రికుటాలయం)లో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రోజున రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రథంలో శివపార్వతుల ఉత్సవాలను ఉంచి గుడి చుట్టూ ఐదు ప్రదక్షిణలు చేసి అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ అన్నదానంలో సుమారు 5000 మంది పైగా భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, వార్డ్ కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పిల్లిగుండ్ల దేవాలయంలో గిరిజా కళ్యాణం హరికథ కాలక్షేపం



ప్రజా గొంతుక గద్వాల టౌన్......

. మహాశివరాత్రి సందర్భాన్ని పురస్కరించుకొని గద్వాల పట్టణ సమీపంలోని హనుమాన్ కాలనీలోని పిల్లిగుండ్ల వద్దగల దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి కాశీ విశ్వేశ్వర స్వామి వారికి విశేషపల పంచామృతాభిషేకములు నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అర్చనా కార్యక్రమాలు నిర్వహించారు.రాత్రి 9 గంటలకు గద్వాల కాశీనాథ్ భాగవతార్ చే గిరిజా కళ్యాణం హరికథా కాలక్షేపం ఏర్పాటు చేశారు. శివరాత్రి జాగరణ లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భక్తులు భక్తిశ్రద్ధలతో గిరిజా కళ్యాణం హరికథ కాలక్షేపాన్ని విన్నారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో స్వామి వారికి రుద్రాభిషేకము నిర్వహించారు. రాత్రి1 గంటకు శ్రీ శివ కామేశ్వరి, కాశీ విశ్వేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.భక్తులు ఈ కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో కన్నులారా తిలకించారు. దేవాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకోవడం, గిరిజా కళ్యాణం హరికథా కాలక్షేపమును వినడం, శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం ను తిలకించడంతో పాటు మరికొందరు భక్తులు పూజాది కార్యక్రమాల్లో సైతం పాల్గొన్నారు. ఈ ఉత్సవ పూజాది ,కళ్యాణ కార్యక్రమాలు ఆలయ పూజారి కృష్ణ సాగర్ అయ్యర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## మహిళా. మత్స్య. పారిశ్రామిక. సహకార సంఘం అధ్యక్షురాలిగా:నూకల స్వాతి



యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 9 వలిగొండ . ప్రజా గొంతుక.ప్రతినిధి

వలిగొండ మండలంలోని గోకారం గ్రామంలో శనివారం మహిళ

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షురాలుగా నూకల స్వాతి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షురాలుగా బుంగమట్ల నాగమణి కార్యదర్శి నూకల కావ్య సభ్యులు కట్ట ప్రమీల రొయ్యల కావ్య మేడగాని మారమ్మ రొయ్యల అంజమ్మ కట్ట లావణ్య కట్ట. అండాలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూకల స్వాతి మాట్లాడుతూ ఒకే ఊరిలో రెండు సంఘాలు చాలా అరుదు అని మన కోసం నిరంతర శ్రమించి కష్టపడి సంఘం కోసం కృషి చేసినటువంటి నూతి చలపతి ముదిరాజుకు మనమందరం రుణపడి ఉన్నామని ఆమె అన్నారు పాలకవర్గం తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# ఫాసిస్ట్ మతోన్మాద,దోపిడీ వర్గలను ఓడించడమే రాయల ఆశయం

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర నాయకులు గోకినేపల్లి వెంకటేశ్వరావు.

ప్రజా గొంతుక న్యూస్/ ఖమ్మం. ఇరుగు పుల్లారావు



దేశంలో విప్లవ పార్టీలు అనైక్యతకు గురై ఉన్నాయని,నేడు మతోన్మాద పాసిస్ట్ దోపిడి వర్గాలను ఓడించుటకు ఐక్యం కావాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర నాయకులు గోకినేపల్లి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.

ఖమ్మంలో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో పార్టీ జాతీయ నాయకులు అమరులు రాయల సుభాష్ చంద్రబోస్ ఎనిమిదవ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన కార్యకర్తలు ఆయన చిత్రపటంపై పుష్పగుచ్ఛాలుంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోకినపల్లి వెంకటేశ్వరరావు హాజరై ప్రసంగిస్తూ, రాయల సుభాష్ చంద్రబోస్ దోపిడీ సమాజం రద్దయి పోయి, కష్టాలు లేని సమస్యలు లేని సమ సమాజం సిద్ధించాలని 50 ఏళ్ల పాటు రహస్యంగా ఎప్పుడో వచ్చిన నిర్మాణం కోసం పోరాటాలు చేశారని ఆయన త్యాగం గొప్పదని అన్నారు. నేడు దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ పాసిస్ట్ మతోన్మాదం ప్రమాదకరంగా తయారైందని, దళితుల మీద, మైనార్టీల మీద, మతోన్మాద దాడులు చేసే అత్యాకాండము కొనసాగిస్తున్నారని ప్రజాస్వామ్య లౌకిక విధానాలకు,రాజ్యాంగానికి వ్యతిరేకమైనదని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో కార్పొరేట్ వర్గాలైన అదాని, అంబానీ కార్పొరేట్ వర్గాలకు దేశంలోని అన్ని వనరులను కట్టబెడుతూ, పేదరికం, నిరుద్యోగం అప్పులు మిగిల్చారని ఆయన అన్నారు. దేశంలో సమ సమాజం సిద్ధించాలంటే రాయల సుభాష్ చంద్రబోస్ నమ్మిన సోషలిజం స్థాపన జరగటకు ప్రజలు ప్రజా పోరాటాలలో ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ నాయకులు కృష్ణ గోగయి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు,సివై పుల్లయ్య,ఆవుల అశోక్, ఆవుల మంగతాయి, గోకినేపల్లి లలిత, టీ ఝాన్సీ( సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కమిటీ కార్యదర్శి) నామాల ఆజాద్,చందు, యోగానందం,లక్ష్మి,అశోక్, శ్రీకాంత్, కరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి.ఐ ఎఫ్ టి యు

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

చర్ల మండల కేంద్రంలోని జిపి కాంప్లెక్స్ లో మిషన్ భగీరథ కార్మికుల డివిజన్ వ్యాప్త జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథ కార్మికులు సమస్యలతో సతమతమవుతున్నారని బ్రతుకులకు భరోసాలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మిషన్ భగీరథ కార్మికుల బతుకులను ఏజెన్సీలకు తాకట్టు పెట్టి గత ప్రభుత్వ%శీ% పబ్బం గడిపిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మీద కార్మికులు వారి సమస్యలు పరిష్కరిస్తుందని కోటి ఆశలతోటి ఉన్నారని 11వ తారీకు భద్రాచలం వస్తున్న సీఎం రాములవారి సాక్షిగా మిషన్ భగీరథ కార్మికుల సమస్యల పరిష్కారానికై స్పష్టత ఇవ్వాలని కోరారు.ఎమ్మెల్యేలకు ఎంపీలకు పెండింగ్లో ఉన్న జీతం కార్మికులకు ఇవ్వాల్సి వచ్చినప్పుడు ఎందుకు పెండింగ్లో పెడుతున్నారని ప్రశ్నించారు,కార్మికులకు అవసరాలు ఉండవా కార్మికులకుకుటుంబాలు లేవా అని ప్రశ్నించారు.పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని కోరారు.ప్రతి కార్మికుడికి బీమా సౌకర్యం కల్పించాలని మరణించిన కార్మికుల కుటుంబాలకి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి మిషన్ భగీరథ కార్మికులను రెగ్యులరైజ్



అదనపు పని భారాన్ని తగ్గించాలని.

సరిపడ సిబ్బందిని నియమించాలని కార్మికులపై ఏజెన్సీల అధికారుల ప్రజా ప్రతినిధుల వేధింపులు ఆపాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ మేడిసుందర్,మద్ది లక్ష్మీనరసింహారెడ్డి

నరేష్, పవన్.శ్రావణ్,రావుల కిషోర్,నీలవాస్, వినయ్,రాజేష్,నవీన్,వినోద్,సాయి, రాజేష్,కృష్ణ,కిరణ్,సుబ్బు,దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులవి ఆత్మహత్యలు కావు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //చర్ల//

చర్ల మండల కేంద్రంలో జి.పి కాంప్లెక్స్ లోని మిషన్ భగీరథ కార్మికుల డివిజన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఐ.ఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి హాజరయ్యి, కార్మికులకు ఎదురవుతున్న సమస్యల గురించి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మిషన్ భగీరథ కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని బ్రతుకులకు భరోసా లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కార్మికుల బ్రతుకులను ఏజెన్సీలకు తాకట్టుపెట్టి గత ప్రభుత్వం పబ్బం గడిపిందని, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని కార్మికులవి ఆత్మహత్యలు కాదు అవి ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే అని చనిపోయిన ప్రతి ఒక్క కార్మికుడికి 50 లక్షల రూపాయలు ఇచ్చి బాదిత కుటుంబాలకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని ఏజెన్సీలో జీవో నెంబర్ 60 ని అమలు చేసి స్కిల్డ్ ఆన్ స్కిల్డ్ హైస్కిల్డ్ ప్రకారం జీతాలు కచ్చితంగా ఒకటవ తారీకే వారి అకౌంట్లో వేయాలని కార్మికులకి బీమా సౌకర్యం కల్పించాలని కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని వారిపై పని భారాన్ని తగ్గించాలని కార్మికుల సమస్యలన్నిటిని సీ.ఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి కొండ. చరణ్, మద్ది. లక్ష్మీనరసింహారెడ్డి, ముల్క. నరేష్, పవన్, ఎల్. శ్రావణ్, రావుల. కిషోర్, నీలవాస్, వినయ్, రాజేష్, నవీన్, వినోద్, సాయి, కృష్ణ, కిరణ్, సుబ్బు, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు






## హలో ఉద్యమకారుడా చలో హైదరాబాద్

సంగిశెట్టి క్రిస్టఫర్

యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 9 ప్రజా గొంతుక ప్రతినిధి

ఈనెల 12న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞత సభ.ను విజయవంతం చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలని వచ్చే జూన్ 2 నాటికి ఉద్యమకారులందరికి గుర్తింపు కార్డులు ఇచ్చి అన్ని ప్రభుత్వ కార్యక్రమాలలో గౌరవించాలని ఆయన అన్నారు ఉద్యమకారులందరూ ఈ నెల 12 మంగళవారం నాడు హైదరాబాద్ కు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నరసింహ యాదగిరి రాజు శంకర్ అలివేల ఎట్టయ్య సత్యవతి తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ సీఐ గా బాధ్యతలు స్వీకరించిన చంద్ర శేఖర్.



షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

షాద్ నగర్ ట్రాఫిక్ విభాగం నూతన సీఐ గా కే.చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... పట్టణంతోపాటు మండలం పరిధిలోని గ్రామాలలో కూడా ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి,సమస్యలు పరిష్కరించే దిశగా తన వంతు బాధ్యతలను నిర్వహిస్తానని తెలిపారు..మహాశివరాత్రి సందర్భంగా మన షాద్ నగర్ కు రావడంతో పాటు భక్తుల భద్రత కోసం ట్రాఫిక్ విభాగం నుండి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న డిప్యూటీ సీఎం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ.



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

మధిర నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుటకు మధిర నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా మధిర మండలం, పట్టణంలో మధిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, రైతు బాంధవుడు, పేదల పాలిటి పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క మధిర మండలం, పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మధిర పట్టణంలో ట్యాంక్ బండ్ విస్తరణ, జూనియర్ కాలేజీ కాంపౌండ్ వాల్, మధిర పట్టణం నుండి నిదానపురం వరకు డబల్ రోడ్డు నిర్మాణం, మధిర పట్టణం నుండి ఆత్కూర్ వరకు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు డివిజన్ కమిటీ అధ్యక్షులు అనుబంధ శాఖల అధ్యక్షులు కార్యకర్తలు మధిర పట్టణ అభివృద్ధి కాముకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని మనవి.

# పట్టా భూమి నుండి రోడ్డు ఎలా ఇస్తారు

**ఇరు వైపుల నుండి 10 ఫీట్ల భూమి చదును చేసి రోడ్డు వేస్తే బాగుంటుంది**

**ఉప్పరిగడ్డ గ్రామ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తిని నేను**

**గ్రామంలో కొంతమంది రోడ్డు విషయంలో రాజకీయం చేయడం సరికాదు**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

పట్టా భూమి నుండి రోడ్డు ఎలా ఇస్తారు.. తమ తాతలు ముత్తాతలు నుండి వస్తున్న పట్టాభూమిది.. నూతన గ్రామపంచాయతీ ఏర్పడిన తర్వాతే పట్టా భూమి నుండి రోడ్డు ఏర్పడిందని అంతకుముందు లేనేలేదని ఉప్పర గడ్డ మాజీ సర్పంచ్ భర్త చందు నాయక్ వివరించారు. తమ పట్టా భూమి నుండి మట్టి రోడ్డు ఉందని అక్కడి నుండే తండా ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. తండాలోని కొంతమంది కాంగ్రెస్ పార్టీ చెందిన నేతలు ఎలాగైనా పట్ట భూమి నుండి సిసి రోడ్డు వేయాలని షాద్ నగర్ శాసనసభ్యులు విర్లపల్లి శంకర్ నుండి రోడ్డును మంజూరు చేయించారు. కానీ మాజీ సర్పంచి అయిన తనకు ఇలాంటి సమాచారం ఇవ్వకుండా తమ పట్టా భూమి నుండి రోడ్డు ఎలా వేస్తారని ప్రశ్నించారు. తమ తోటి ఎలాంటి సంప్రదింపులు చేయకుండా అధికారులతో మాట్లాడి సిసి రోడ్డు వేస్తామనడం సరైన పద్ధతి కాదని అన్నారు. అంతేకాకుండా తనపై పోలీస్ స్టేషన్ లో, మండల రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రోడ్డుకు ఒకవైపు తమ పట్టణం ఉంద ని మరోవైపు తండాకు చెందిన కొంతమంది వ్యక్తుల భూములు ఉన్నాయని వివరించారు. రెండు వైపులా నుండి 10 ఫీట్ల చొప్పున తీసి 20 ఫీట్ల రోడ్డు వేయాలని చెప్పినప్పటికీ మొత్తం 20 ఫీట్లు తమ పట్టా పొలం నుండి తీసుకుంటా మనటం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. దాంతో తాను కోర్టును ఆశ్రయించి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకువచ్చినట్లు తెలిపారు. తాను పదవిలో ఉన్నన్ని రోజులు ఎవరు నోరుమెరపని నేతలు పదవి దిగిన కొన్ని రోజులకే ఇలా ఇస్తారా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఉప్పర గడ్డ తండాలో ఇప్పటికే గ్రామ పంచాయతీ భవనానికి తమ పట్టా భూమి ఇచ్చామని, పాఠశాల భవన నిర్మాణానికి తమ పట్టా భూమి ఇచ్చామని గుర్తు చేశారు. తండ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఉద్దేశంతో తమ పట్టాభూమి సైతం ఇస్తుంటే కొంతమంది నేతలు ఇది అలుసుగా చేసుకుని నా భూమి నుండి రోడ్డు వేస్తాం అనడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఉప్పర గడ్డ గ్రామపంచాయతీ నుండి జయరాం తండా వరకు సుమారు ఒక కిలోమీటర్ ఉన్నప్పటికీ తండా రోడ్డుకు ఇరువైపులా గిరిజనుల పొలాలతో పాటు బీసీల వ్యవసాయ పొలాలు ఉన్నాయి. రోడ్డుకు ఇరువైపులా భూములు ఇస్తేనే సిసి రోడ్డు వేసేందుకు అవకాశం ఉంది.. కానీ కొంతమంది నాయకులు ఉద్దేశపూర్వకంగానే తన పట్టా పొలం నుండి రోడ్డు వేయాలని భీష్మించడం సరైన పద్ధతి కాదని వివరించారు. తన పట్ట పొలం నుండి ఎట్టి పరిస్థితుల్లో రోడ్డుకు భూమి ఇచ్చే పరిస్థితి లేదని తేల్చి చెప్పారు.

**ఇరు వర్గాల ప్రజలు చర్చిస్తేనే సమస్య పరిష్కారం**




**పంచాయతీ కార్యదర్శి లక్ష్మి**

ఫరూక్ నగర్ మండలం ఉప్పర గడ్డ గ్రామపంచాయతీలో సిసి రోడ్డు వేసే విషయంలో మీరు వర్గాల ప్రజలు సమన్వయంతో చర్చించుకుంటేనే సమస్య పరిష్కారం అవుతుందని పంచాయతీ కార్యదర్శి లక్ష్మి తెలిపారు. పట్టా భూమి నుండి కొన్ని ఏళ్లుగా నడుస్తున్న మాట వాసవమే నని, రోడ్డు విషయంలో మాత్రం కాంగ్రెస్ టీఆర్ఎస్ నేతల మధ్య సయోధ్య కోరడం లేదని దాంతోనే సిసి రోడ్డు నిర్మాణ విషయంలో సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. ఇరు వర్గాల వారు సామరస్యంగా చర్చించుకుంటే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

**కోర్టు నుండి వచ్చిన ఇంజక్షన్ ఆర్డర్ తో పనులు చేయలేం**

**పంచాయతీరాజ్ ఏ ఈ గోపాల్**

పట్టా భూమి లో సిసి రోడ్డు వేయవద్దంటూ మాజీ సర్పంచ్ భర్త చందులాల్ నాయక్ కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకోవచ్చారని అందువల్ల రోడ్డు పనులను నిలిపివేసినట్లు ఫరక్ నగర్ మండల పంచాయతీరాజ్ ఏఈ గోపాల్ తెలిపారు. ఇంజక్షన్ ఆర్డర్ ను ఉపసంహరించుకుంటేనే పనులు చేసేందుకు వీలుంటుందని వివరించారు. అప్పటివరకు మరో ప్రాంతంలో పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ





**శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదానం**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యులు స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామ స్మరణ మార్మోగింది. అనంతరం దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతి శర్మ, రాఘవేంద్రాచార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా హైదరాబాద్ కు చెందిన భాగ్యమ్మ శివరాత్రి సందర్భంగా భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం గౌడ్, వసంత రావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, సుప్ప నర్సింలు, క్యాసెట్ శ్రీనివాస్, లక్ష్మణ్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకర్ గౌడ్, యాదగిరి, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, వీఆర్వో బచ్చన్న, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చల్లా వంశీచంద్ర రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకుందాం!!

### కేశంపేట మండల కాంగ్రెస్ కమిటీ పిలుపు.

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:

కాంగ్రెస్ పార్టీ నుండి ఉమ్మడి జిల్లా ఎంపీగా పోటీ చేయబోతున్న ఏఐసీసీ కార్యదర్శి సిడబ్ల్యుసి.,ప్రత్యేక అహ్వానిత సభ్యుడు,పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చల్ల వంశీ చందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ మండల అధ్యక్షులు వీరేష్, యువజన విభాగం అధ్యక్షులు భాస్కర్ గౌడ్.శనివారం మండల కేంద్రంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,,తొలి విడతలో ఉమ్మడి జిల్లా ఎంపీ అభ్యర్థిగా చల్ల వంశీ చందర్ రెడ్డిని ఎంపిక చేయడం ఆశించదగ్గ విషయమని అన్నారు.. వంశీ చందర్ రెడ్డిని నియమించిన తెలంగాణ సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,ఏఐసిసి అధ్యక్షులు కార్గే,కేసీ వేణు గోపాల్,తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్,అలాగే తెలంగాణ ఇంచర్జ్ దీప దాస్ మున్సి,మండల కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేశంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కూడా వీరేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలాగమొని గిరి,మండల్ బీసీ కమిటీ అధ్యక్షులు రావుల పెంటయ్య, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన పార్లమెంట్ అభ్యర్థిని అధిక మెజారిటీతో కాంగ్రెస్ మండల కమిటీ గ్రామ కమిటీలు మహిళా కమిటీలు యువజన కమిటీలు అనుబంధ సంస్థలు అన్నీ ఏకమై భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు.కొత్తపేట గ్రామ యూత్ అధ్యక్షుడు శ్రీధర్, కృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.







## గృహ జ్యోతి దరఖాస్తులను గ్రామ పంచాయతీల వద్దనే స్వీకరించాలి..

**సిర్పంగి స్వామి**

**సిపిఎం మండల కార్యదర్శి**




**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి 9 వలిగొండ . ప్రజా గొంతుక.ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 300 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ పథకంలో పేర్లు రాని లబ్ధిదారులను ఎంపీడీవో కార్యాలయం చుట్టూ తిరగకుండా గ్రామ పంచాయతీల వద్దనే స్పెషల్ అధికారుల ద్వారా దరఖాస్తులను స్వీకరించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు శనివారం. ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వం అధికారులు ఎంపీడీవో ఆఫీస్ దగ్గరనే దరఖాస్తులను స్వీకరించాలని పద్ధతి ద్వారా గ్రామాల నుంచి లబ్ధిదారులు ఎండాకాలం కావడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతూ మండల కేంద్రానికి రావాల్సి వస్తుందని ప్రభుత్వం ఎక్కడికక్కడ గ్రామపంచాయతీల వద్దనే ఇటీవల నియామకం చేసిన స్పెషల్ అధికారులకు దరఖాస్తులను స్వీకరించే బాధ్యత అప్పుజెప్పాలని అన్నారు అదేవిధంగా ఇటీవల కరువుతో ఎండిపోతున్న పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా పరిశీలన జరిపించి నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 20,000 రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేశారు..

## ఆడపడుచులకు అన్నదానం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి




ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్/ నాగార్జున సాగర్ నియోజక వర్గం

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం,నందికొండ మున్సిపాలిటీ పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంగరంగ వైభవంగా మహిళలు నిర్వహించడం జరిగింది.పోరాటాలు సాగించిన వీరనారిమనులు రాణి రుద్రమ దేవి,సమ్మక్క సారలమ్మ దేవతలు, చాకలి ఐలమ్మ, సావిత్రిబాయి పూలే , ఝాన్సీ లక్ష్మీబాయి లాంటి వారు ప్రాణాలను త్యాగం చేసిన మనదేశ గడ్డపై స్త్రీ శక్తిని మించిన ఏ శక్తీ లేదని బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారు అన్నారు.అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా అన్నదానానికి పదివేలు రూపాయలు విరాళం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యంపిపి అనురాధ,కె.సునంద,నిర్మల జానీ,భాను,జానకి రెడ్డి,నాగమణి,పమ్మి శ్రావణి, అనురాధ (రిటైర్డ్) మరియు తదితరులు పాల్గొన్నారు

## ఎడ్ల పందాలను ప్రారంభించిన సీఐ మధు, కాంగ్రెస్ నాయకులు.



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఎడ్ల పందాలను ప్రారంభించిన మధిర సీఐ మధు, టౌన్ ఎస్ఐ సంధ్య, మధిర మాజీ వ్యవసాయ శాఖ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా హనుమంతరావు, మాజీ శివాలయం చైర్మన్ పాటిబండ్ల సత్యం బాబు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మొండితోక సుధాకర్ రావు దుంప వెంకటేశ్వర రెడ్డి, దారా బాలరాజు, అద్దంకి రవికుమార్,కోట డేవిడ్ ,మునుగోటి వెంకటేశ్వర్లు, కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్, కర్లపూడి వాసు,నిడమానూరు వంశీ, యన్నం కోటేశ్వరావు,ఐలూరు సత్యనారాయణ రెడ్డి, బెజవాడ రవిబాబు, వంకాయలపాటి నాగేశ్వరరావు, చిలువేరు బుచ్చిరామయ్య, తేజావత్ బాల నాయక్, దూదేకుల జానీ, సంపసాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల నస్పూర్ మున్సిపాలిటీలలో 9 కోట్ల 70 లక్షల నిధులతో.పలు అభివృద్ధి పనులకు

**శ్రీకారం చుట్టిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**

ప్రజా గొంతుక న్యూస్ :



మంచిర్యాల జిల్లా శనివారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మంచిర్యాల నస్పూర్.మున్సిపాలిటీలో తొమ్మిది కోట్ల 70 లక్షల రూపాయాలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన చేసినారు.మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 9 వార్డు రంగంపేట. 12 .గోపాల్ వాడ.,4 శ్రీ కృష్ణ నగర్.వార్డుల్లో అలాగే నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు హిమ్మత్ నగర్ 15వ వార్డు సంఘ మల్లయ్య పల్లె లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు అనంతరం మాట్లాడుతూ మంచిర్యాల నర్సపూర్ మున్సిపాలిటీలను రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా రూపు రేఖలు మారుస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## యువజన కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శిగా పెరుమాళ్ళ అనిల్ కుమార్ నియామకం




ప్రజా గొంతుక ప్రతినిధి,డిండి:

దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో డిండి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో అనిల్ కుమార్ కు నియామక పత్రాన్ని అందజేశారు,ఈ సందర్భంగా పెరుమాళ్ళ అనిల్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా కార్యదర్శిగా నియమించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నానని నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ బలోపేతానికి నా వంతుగా కృషి చేస్తా అని ఆయన తెలియజేశారు,నల్లగొండ జిల్లా కార్యదర్శిగా నియమానికి సహకరించిన డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూలూరి ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నలగొండ పార్లమెంట్ ఇంచార్జ్ కొర్ర రామ్ సింగ్ నాయక్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మి తిరుపతి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్,దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ కి, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేరడుగొమ్ము మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పాపా నాయక్,జరుపుల తిరుపతి, యువ నాయకులు వరిమల్ల మల్లేష్,బద్దెల మహేందర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, యువజన కాంగ్రెస్ చందంపేట మండలం అధ్యక్షులు రామావత్ సాయి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లకుంట కాలనీలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం



ప్రజా గొంతుక గద్వాల టౌన్.............

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నల్లకుంట కాలనీలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు మధ్య ఈ కళ్యాణం కమనీయంగా జరిగింది. పూజారి సంజీవయ్య శర్మ ఈ కళ్యాణ మహోత్సవాన్ని జరిపారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పార్వతీ పరమేశ్వరుల నామస్మరణల మధ్య ఈ కళ్యాణాన్ని కనులారా తిలకించారు. లక్ష్మయ్య శెట్టి దంపతులు, కె. నాగేశ్వరరావు దంపతులు ఈ కళ్యాణంలో దంపతుల జంటలు గా శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణ వేదిక ముందు కూర్చున్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు దంపతుల జంటలు ఒడిబియ్యాన్ని పెట్టారు. అనంతరం తీర్థ ప్రసాదాలు,అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలు అన్ని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవాలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగాయి. ఆలయ కమిటీ చైర్మన్ పులిపాటి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బి. సుధాకర్, కోశాధికారి శాస నూరు నాగరాజు, ఉపాధ్యక్షులు వెంకట రాములు, నల్లారెడ్డి, పరమాల రామ్ రెడ్డి, సోనీ వెంకటేష్, అల్లంపల్లి వెంకటేష్ కె. బాలాజీ, అర్జున్ రావు, ప్రభాకర్ శెట్టి, రాజశేఖర్ రెడ్డి, వాల్మీకి రాజు ,పి .నాగేష్ , గట్టు శేఖర్, శేషన్న, పెట్రోల్ బంక్ నాగేందర్, నల్లకుంట కాలనీ యువకులు తదితరులు కల్యాణోత్సవం, అన్నదానంలో తమ తమ సేవలు అందజేశారు. భక్తులు పెద్ద ఎత్తున కళ్యాణ మహోత్సవం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎంపీ టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కౌన్సిలర్లు,నాయకులు



ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి

నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడం పట్ల నందికొండ కాంగ్రెస్ కౌన్సిలర్ లు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం కుందూరు రఘువీర్ రెడ్డి కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ మాట్లాడుతూ నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో రఘువీర్ ను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.రఘువీర్ గెలుపు కొరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మంగత నాయక్,పగడాల నాగరాజు,ఆదాసు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



- ఆగాపే గుడ్ షెఫర్డ్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

పట్టణంలోని దయానిలయం రోడ్ లో ఉన్న ఆగాపే గుడ్ షెఫర్డ్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ పురస్కరించుకొని పాఠశాలలో పిల్లలే ఉపాధ్యాయులై పాఠాలు బోధించడం జరిగింది.స్వయం పరిపాలన దినోత్సవ వేడుకల్లో విద్యార్థుల్లో కలెక్టర్ గా కళ్యాణి,ఆర్జేడిగా ఈశ్వర్,డిఇఓగా ఇజ్రాయిల్, ఎంఈఓ గా రేవంత్,కరస్పాండెంట్ గా అనిత,హెడ్మాస్టర్ గా ప్రవీణ్ ప్రకాష్ మరియు ఇతర విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా, వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డా.కె.ఎం.జాన్,కరస్పాండెంట్ డా.జయమణి జాన్,హెచ్.ఎం రాజు,రాజ్‌కుమార్. ఆర్(ఆడిటర్,యుసిబిసి జనగామ) మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కొన్నే గ్రామంలో మహా అన్నదానం

### పాల్గొన్న సామాజికవేత్త కోడూరు శివకుమార్ గౌడ్



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామ శివాలయంలో మహాశివరాత్రి వేడుకల సందర్భంగా శివ భక్తుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం లో సామాజికవేత్త కోడూరు శివకుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చెవిటి శ్రీకాంత్, పట్నం శెట్టి భద్రయ్య, వేముల లక్ష్మణ్ గౌడ్, తాటికొండ నర్సయ్య, ఇటుకల అభినయ్, వేముల సంపత్, శ్రీను, పిట్టల శివకుమార్, కుందారం లక్ష్మీనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యత

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం:



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలనలో మహిళల ప్రాతినిథ్యం, భాగస్వామ్యం గణనీయంగా పెరిగిందన్నారు. అన్ని రంగాల్లో మహిళలను అభివృద్ధి, ప్రగతి పథంలో తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందన్నారు. మహిళల సాధికారితతో పాటు ఆర్థిక స్వాలంబనకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, ఇంటింటికీ రూ.500 గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి గ్యారంటీలను కొత్త ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని అన్నారు.

అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు, సమాన హక్కులు దక్కాలని ఆకాంక్షించారు. మహిళల అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల ద్వారా త్వరలోనే మరిన్ని వినూత్న కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందనిఅన్నారు.మహిళలకు అండగా ఉండేలా కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని కొత్త పథకాలు అందుబాటులోకి తెస్తుందని అన్నారు. మహిళా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం తప్పకుండా దేశమందరి దృష్టిని ఆకర్షిస్తుందనే నమ్మకం ఉందన్నారు.

# కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం సరోజినీ మాత

శ్రీ సరోజినీ మాత నాగేంద్రుని దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

అంగరంగ వైభవంగా గుడి ప్రతిష్టాపన కార్యక్రమం

కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చెక్కల శ్రీశైలం ముదిరాజ్

మరియు ఆదాబ్ హైదరాబాద్ షాద్ నగర్ ఇంచార్జ్ బైరమోని మహేష్ ముదిరాజ్

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి



భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం శ్రీ సరోజినీ మాత నాగేంద్రుని విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం షాద్ నగర్ పట్టణంలోని నెహ్రూ నగర్ కాలనీలో అంగరంగ వైభవంగా గుడి ప్రతిష్టాపన కార్యక్రమం జరిపించారు శ్రీ సరోజినీ మాత యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా అమ్మ వారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గురువారం నాడు అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం తో పాటుగా మహా పూజా కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు మరియు కాలనివాసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే గుడి నిర్మాణానికి ముందుకు వచ్చిన దాతలను శాలువా మరియు మేమెంటో లతో స్వాగత సత్కారాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కౌన్సిలర్ ఎజాద్ అహ్మద్ (అడ్డు) మరియు బాలాజీ (బల్లు)ఆధ్వర్యంలో రెండు రోజుల పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ గుడి నిర్మాణానికి రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చెక్కల శ్రీశైలం ముదిరాజ్ తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేవాలయాలను సందర్శించడానికి కొంత సమయాన్ని కేటాయించాలని, తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని గుర్తుచేశారు. ఆలయాలు భారత సంస్కృతీ సంప్రదాయాలకు తార్కాణాలని తెలిపారు. నేటి సమాజంలో యువత పాత్ర చాలా కీలకమైందని శ్రీ సరోజినీ మాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెహ్రూ నగర్ కాలనీలో ఇలాంటి గుడి నిర్మాణం జరగడం సంతోషించదగ్గ విషయమని అన్నారు ఈ కార్యక్రమంలో ఆదాబ్ హైదరాబాద్ షాద్ నగర్ ఇంచార్జ్ బైరమోని మహేష్, పులమోని అంజి, గిరీష్,కరణకోట నాగరాజు, కౌశిక్, తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..

## -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం



ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలోసిపిఎం మండల బృందం పలు గ్రామాలలో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ మండలంలో 20 వేలా హెక్టార్లలో వరి మొక్కజొన్న పంటలు ప్రధాన పంటలుగా ఉన్నాయని ఎక్కువభాగం బోర్లు వ్యవసాయ బావుల ఆధారంగా పంటలు పండుతాయని వర్షాలు లేక, బోర్లు బావుల కింద రైతులు సాగు చేస్తున్న వరి పొలాలు పొట్ట దశలో, కంకి దశలో ఉన్నాయని ఇప్పటికే మూడు మీటర్ల లోతులో భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల బోర్లు బావులు ఎండిపోతున్నాయన్నారు. రైతులు ఇప్పటికే ఎకరాకు పాతిక వేలు చొప్పున పెట్టుబడులు పెట్టి పూర్తిగా నష్టపోయారని, కళ్ళముందే నీరు లేక పరిపొలాలు ఎండిపోతుంటే రైతులు ఆవేదన చెందుతున్నారని, గత్యంతరం లేక పశువులను మేపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బోర్లు పూర్తిగా అడుగంటిపోయాయని, మండలంలో తాగునీటి ఎద్దడి ఏర్పడిందని, మూగజీవాలు అల్లాడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులను కుంటలను నింపాలని, తద్వారా భూగర్భ జలాలు పెరిగి సాగు త్రాగు నీటి కొరత నుండి అరికట్టి ప్రజలను, రైతుల పంట పొలాలను కాపాడాలని వారి కోరారు. ఇప్పటికే ఎండిపోయిన పంటలకు సంబంధిత అధికారులు సర్వే నిర్వహించి ఎకరాకు 50 వేల రూపాయల పంట నష్ట పరిహారాన్ని అందించి కరువు నివారణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు లి మినలాపురం ఎల్లయ్య రామగళ్ళ అశోక్ అన్య బోయిన శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి సుధాకర్ అన్య బోయిన రాజు మనీ బాల నరసయ్య నాగరాజు కనుకయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు

# ఏక్షణమైనా.ఎలక్షన్ నోటిఫికేషన్..!

మొత్తం మీద ఎన్నికల వేడి బాగా పెరిగిపోతోంది

**ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి**




ఓ పక్క వేసవి కాలం రాకముందే దేశం మొత్తం మీద ఎన్నికల వేడి బాగా పెరిగిపోతోంది. ఇందులో తెలుగు రాష్ట్రాలు ప్రత్యేకమనే చెప్పాలి.

తెలంగాణాలో పార్లమెంటు ఎన్నికలు మాత్రమే జరగబోతున్నాయి. ఏపీలో అసెంబ్లీతో పాటు పార్లమెంటు ఎన్నికలు కూడా జరగబోతున్నాయి. తెలంగాణలో మొన్నటి డిసెంబర్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన విషయం తెలిసిందే. అందుకనే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మెజారిటీ సీట్లు గెలుచుకునేది నువ్వా-నేనా అని (కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ) మూడుపార్టీల మధ్య పోటీ పెరిగిపోతోంది. మొత్తం 17 సీట్లలో మెజారిటీ సీట్లను గెలుచుకునేందుకు పార్టీల మధ్య పోటీ పెరిగిపోతోంది.

ఈ నేపథ్యంలోనే పార్టీలన్నీ ఎన్నికల షెడ్యూల్ కోసం ఎదురుచూస్తున్నాయి. షెడ్యూల్ ఎప్పుడెప్పుడు రిలీజవుతుందా ? అని ఆసక్తిగా ఆరా తీస్తున్నాయి. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో 11వ తేదీన వివిధ రాష్ట్రాల కమీషనర్లు, ఉన్నతాధికారులతో ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష జరపబోతున్నారు. కాబట్టి 13వ తేదీ తర్వాత ఏ రోజైనా షెడ్యూల్ విడుదలయ్యే అవకాశాలున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## అన్యువల్ ఇంక్రిమెంట్ కొరకు ఆడిట్ సిబ్బంది తనిఖీ



ప్రజా గొంతుక న్యూస్/ మార్చి 9/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాల్స్ రెండు రోజులపాటు కొత్తగూడెం ఏరియాలోని ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు మార్చి నెలలో అర్హతను అనుసరించి అన్యువల్ ఇంక్రిమెంట్ యొక్క బేసిక్ అప్డేషన్ కొరకు కార్పొరేట్ లోని ఆడిట్ డిపార్ట్మెంట్ వారిచే తనిఖీ చేయించడం జరిగింది.

గతంలో ఈ అన్యువల్ ఇంక్రిమెంట్ ఆడిటింగ్ కార్పొరేట్ ఆఫీస్ కు వెళ్ళి ఆడిటింగ్ జరిగేది ఇప్పుడు ఈ ప్రక్రియను కొత్తగూడెం ఏరియా ఆడిట్ డిపార్ట్మెంట్ వారు వచ్చి ఉద్యోగుల యొక్క అన్యువల్ ఇంక్రిమెంట్ మార్చి నెలసరి జీతంతో రావడం కొరకు మరియు ఎటువంటి జాప్యం జరగకుండా ఇంటర్నల్ ఆడిట్ డిపార్ట్మెంట్ వారే వారి యొక్క బృందంతో ఈ ఆడిటింగ్ ను కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ నందు కొత్తగూడెం ఏరియాలోని మైన్స్ మరియు డిపార్ట్మెంట్ లలో పనిచేయు సంబంధిత క్లారికల్ సిబ్బందిని కాన్ఫరెన్స్ హాల్ లో సమావేశపరిచి వారి యొక్క మైన్స్ మరియు డిపార్ట్మెంట్ ఉద్యోగుల అన్యువల్ ఇంక్రిమెంట్ ను ఆడిటింగ్ చేయించడం జరిగింది. అలాగే ఆడిటింగ్ లో వ్యక్తపరిచిన సందేహాలను పరిష్కరిస్తూ తగిన సమయంలో సుమారు 1795 మంది ఉద్యోగుల యొక్క బేసిక్ అప్డేషన్ ప్రపోజల్స్ ను ఆడిటింగ్ చేయడం జరిగింది .ఇందులో 1480 మంది ఉద్యోగులు డైలీ రేటెడ్ వారు ఉండగా 315 మంది మంత్రి రేటెడ్ ఉద్యోగులు ఉన్నారు.

ఆడిట్ పనితీరును కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు హాజరై పర్యవేక్షించారు. మరియు ఉద్యోగులకు అన్యువల్ ఇంక్రిమెంట్ ఆలస్యం కాకుండా త్వరితగతిన చేయడానికి ఏరియాకు వచ్చిన ఏజీఎం (ఫైనాన్స్) ఇంటర్నల్ అధికారి ఈ. బీభత్స కి మరియు ఇంటర్నల్ ఆడిట్ టీం కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు ఎస్ ఓ టు జి ఎం జీవి కోటిరెడ్డి, ఏజిఎం (ఫైనాన్స్) కొత్తగూడెం ఏరియా కే.హనా సుమలత, పర్సనల్ మేనేజర్ బి.శివకేశవరావు, సీనియర్ పిఓ ఎం.మురళి, ఎకౌంట్స్ ఆఫీసర్ ఇంటర్నెట్ డిపార్ట్మెంట్ ఏ.నాగేశ్వరావు మరియు కొత్తగూడెం ఏరియాలోని మైన్స్ మరియు డిపార్ట్మెంట్ లలో పనిచేయు సంబంధిత క్లారికల్ సిబ్బందిని పాల్గొనడం జరిగింది.

## ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి జారిపడి హమాలీ కార్మికుని మృతి...





రాజాపేట మార్చి 9 ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:

మండలం లోని పారుపల్లి గ్రామానికి చెందిన కడారు పర్వతాలు (48) శనివారం చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు జారిపడగా వెంటనే చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లుగా నిర్ధారించారు. పోస్ట్ మార్టం నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య కమలమ్మ, ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు వున్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రాజపేట ఎస్సై సుధాకర్ రెడ్డి తెలిపారు.

## నల్ల బ్యాడ్జీలతో గ్రామపంచాయతీ కార్మికుల నిరసన

మనోహరాబాద్

09మార్చ్(ప్రజా గొంతుక):



పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని గ్రామ పంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు పెండింగ్లో ఉన్న తమ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి పంచాయతీ కార్యాలయం ముందు శనివారం నిరసనను తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో క్షేత్రస్థాయిలో గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్న గ్రామపంచాయతీ కార్మికుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలని కోరారు.కార్మికులకు 3 నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని,అదేవిధంగా జీవో 51ని రద్దు చేసి,మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని తొలగించి,పాత క్యాటగిరి విధానాన్ని కొనసాగించాలని,తదితరుల డిమాండ్లతో ఈనెల 11న ఎమ్మెల్యేల ఇండ్ల ముందు,21న పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముందు చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంజయ్య,నవనీత,శోభ,బాలమణి,తదితరులు పాల్గొన్నారు.

## డేట్ అయిపోయిన ఐస్ క్రీమ్ లు అమ్ముతున్నారు జాగ్రత

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




చౌటుప్పల్ మండలం డి నాగవరం గ్రామంలో శనివారం రోజున క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు జరుగుతున్న సమయంలో అక్కడ డేట్ అయిపోయిన ఐస్ క్రీమ్ లను అమ్మడం జరుగుతున్న సమయంలో డి నాగవరం గ్రామస్తులు చాకచక్యంగా వ్యవహరించి పట్టుకోవడం జరిగినది.ఐస్ క్రీమ్ అమ్మే అతను చెప్పిన విషయం నాకు ఏమి తెలువదు అంతా మా సేటుకే తెలుసు అని అంగీకరించాడు.కావున మా గ్రామంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామ ప్రజలు అన్నారు.చిన్న చిన్న పిల్లలు,పెద్దవారు జాగ్రతగా ఉండాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు.బండ్ల మీద వచ్చి అమ్మే వాటి పట్ల జాగ్రతగా ఉండాలని కోరారు.చిన్న పిల్లల తల్లి దండ్రులు పిల్లల పట్ల జాగ్రత వహించాలని అన్నారు.గుర్తు తెలియని వ్యక్తుల పట్ల జాగ్రత వహించాలని అన్నారు.

# ఘనంగా ముగిసిన సిద్దేశ్వరుడి ఉత్సవాలు






ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం:

బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన అగ్నిగుండ ప్రవేశ కార్యమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అగ్నిగుండాలను దాటేందుకు భక్తులు పెద్ద ఎత్తున పోటీలు పడ్డారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేస్తే సకల దోషాలు తొలగుతా యని భక్తుల నమ్మకం. నాలుగు రోజులుగా నిర్వహి స్తున్న బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుండే కాకుండా పొరుగు జిల్లాలైన

కరీంనగర్, మెదక్, నల్లగొండ తదితర జిల్లాల నుం డి భక్తులు వేలాదిగా తరలివచ్చారు.విస్తృత ఏర్పాట్లు చేసిన అలయ అధికారులు బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ అధికారులు విస్తృ తంగా ఏర్పాట్లు చేశారు. ఈవో రత్నాకర్రెడ్డి పర్య వేక్షణలో ముఖ్యంగా భక్తులకు రవాణా సదుపా యం, తాగునీటి, భక్తులు మూడు రోజుల పాటు ఆలయ పరిసరాల్లోనే ఉండడంతో వసతి ఏర్పాట్లను కూడా చేశారు. అలాగే శివపార్వతుల కళ్యాణం తీరుభక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయంలోని సదుపాయాలను ఈఓతో పాటు, ప్రధాన పూజారి ఓం నమఃశివాయలు నిత్యం పర్యవేక్షిస్తూ ఆలయ పరిసరాల్లో తిరుగుతూ సేవలు అందించారు.సిఐ సాయిరమణ,ఎస్ఐ సతీష్ ఆద్వర్యంలో పటి ష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. అగ్నిగుం డాలను దాటే సమయంలో భక్తులు ఒక్కసారిగా పోటెత్తకుండా పోలీసులను పెద్ద మొత్తంలో మోహరింపజేశారు.ఈ కార్యక్రమంలో ఈవో వంశీ, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గాలి కృష్ణ , డైరెక్టర్లు గుంటిపల్లి హరినాథ్ , ఆరేళ్ల భాస్కర్ , నిమ్మ కరుణాకర్ రెడ్డి , ఈర్ల శివరాములు , వల్లాల సత్యం , జింగిటి కళ్యాణి నరేష్ , సానిక రాజు , నూకల భూపాల్ రెడ్డి , బైరగోని కనకయ్య , ఆలేటి సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కేంద్రంలో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం





-ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

పట్టణంలోని స్థానిక బీరప్ప గడ్డ దగ్గర ఉన్న మల్లిఖార్జున స్వామి దేవాలయంలో యాదవ సంఘం ధర్మకర్తల ఆధ్వర్యంలో శ్రీ జమదగ్ని -రేణుక ఎల్లమ్మ,శ్రీ మల్లికార్జున స్వామి-గొల్ల కేతమ్మ కళ్యాణ మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి సంవత్సరం

శివరాత్రి పురస్కరించుకొని స్వామి వారికీ అమ్మవారికి కల్యాణం నిర్వహిస్తారు.ఇంటింటా బోనాలు తీసుకొని వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా టీపీసీసీ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ సభ్యులు కమిటీ హాల్ కావాలని అడగగా వెంటనే స్పందించి 8 లక్షల రూపాయలు అందజేస్తానని తెలిపారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుణ్ణి వెడుకున్నట్లు తెలిపారు.మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని ఎలాంటి అవసరం వచ్చిన వెంటనే స్పందిస్తానని తెలిపారు.అనంతరం యాదవుల ఐక్యత గురించి కొనియాడి,అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కమిటీ క్యాలెండర్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు బనుక సిద్ది రాజ్ యాదవ్,జనగామ పట్టణ యాదవ సంఘం నాయకులు కానుగంటి ముత్తయ్య యాదవ్,యాదవ సంఘం అధ్యక్షులు కనుగాంటి శేఖర్ యాదవ్,యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు పోతర్ల యాదగిరి,పెద్ద గొల్ల కుకట్ల మల్లయ్య యాదవ్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్,ఆలయ ధర్మకర్త కూకట్ల మల్లయ్య,రాపోతుల మల్లయ్య,జంగా మైసయ్య,

ఆవుల భాస్కర్,వీరబోయిన కుమార్ పులిగిల్ల చంద్రయ్య ఆవుల శ్రీనివాస్,కానుగంటి పెంటయ్య,కూకట్ల సంతోష్,జనగామ మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్,యాదవ సంఘం నాయకులు సర్వల నర్సింగరావు,మారబోయిన సమ్మయ్య యాదవ్,జక్కుల వేణుమాధవ్,బాలకృష్ణ యాదవ్, ఉప్పలయ్య యాదవ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి,చేంచారపు బుచ్చిరెడ్డి,మేడ శ్రీనివాస్,దూడల సిద్ధయ్య గౌడ్,ప్రకాష్ యాదవ్,కోట నాయక్, ప్రవీణ్,దుర్గేశ్,రాజు,రాజేష్,శివ సాయి తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

-ముఖ్య అతిథిగా హాజరైన డీసీసీ అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:




తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మహిళలకు ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో రానించేలా సహకరించిందే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.మహిళ అయిన ఇందిర గాంధీ ని దేశ ప్రధానిగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని,ఒక మహిళ అయిన ప్రతిభ పాటిల్ గారిని దేశ రాష్ట్రపతిగా చేసిన గొప్ప పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.అలాగే మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా మాట్లాడుతూ దేశంలో మహిళలను ప్రోత్సహించిన పార్టీ కాంగ్రెస్ అని కొనియాడారు.మహిళలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనేలా చేసి యాభై శాతం రిజర్వేషన్ కల్పించిన గొప్ప చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని అందుకు మహిళలు అంత కాంగ్రెస్ పార్టీకి ఋణపడి ఉండాలని తెలియజేశారు.అనంతరం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రకు సంఘీభావంగా జిల్లా పార్టీ కార్యాలయం నుంచి ఒక కిలో మీటర్ వరకు యాత్ర చేసి ముగించారు.ఈ కార్యక్రమంలో కొమ్మూరి అరుణ,కొమ్మూరి దివ్య,మహిళా కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నీలం పద్మ,జనగామ మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ పుష్పా రెడ్డి,ప్రధాన కార్యదర్శి వంగాల కళ్యాణి,సుంకరి నిర్మల,పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత,పట్టణ మైనారిటీ అధ్యక్షురాలు సోషల్ మీడియా కోఆర్డినేటర్ విజయలక్ష్మి,జనగామ మండల అధ్యక్షురాలు కాముని జయ,నర్మేట్ట అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మి,తరిగొప్పుల మండల అధ్యక్షురాలు చొక్కారపు రమ,బచ్చనపేట మండల్ అధ్యక్షురాలు వేణు వందన మరియు అన్ని గ్రామాల అధ్యక్షులు ముఖ్యమైన మహిళా కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# గూడెం గ్రామంలో శివ పార్వతుల కళ్యాణం

ప్రజా గొంతుక న్యూస్

కొల్లాపూర్ ఇంఛార్జి మార్చి 09:-

చిన్నంబావి మండల పరిధి లోని గూడెం గ్రామం లో మహా శివరాత్రి సందర్భం గా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం గ్రామం లో స్వామి వారిని వీధుల గుండా ఊరేగింపు చేశారు.అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో శివ సాగర్,రైతు కమిటీ అధ్యక్షుడు క్యాతూర్ ాముడు,రంగస్వామి,నాయుడు,బిచ్చన్న,వెంకటస్వామి, బాలకృష్ణ,బాలీశ్వర్,భక్తులు,గ్రామ ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.



## తాళం వేసిన ఇంట్లో దొంగతనం



**మనోహరాబాద్ 09మార్చ్(ప్రజా గొంతుక)**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపల్లి గ్రామంలో తాళం వేసిన ఇంట్లో తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన మాదాసు రమేష్,వెంకటాయపల్లి గ్రామంలో ఉంటున్న తన మామ బొబ్బిళ్ళ సత్తయ్య చనిపోగా ఈనెల 6న దశదిన కర్మ ఉండడంతో ఇంటికి తాళం వేసి అక్కడకు వెళ్లారు.తిరిగి శుక్రవారం రాత్రి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నట్లు వారు గమనించారు.వెంటనే ఇంట్లోకి వెళ్లి చూడగా మంచం కింద ఉన్న కబ్బ్ బోర్డ్ లో 50 తులాలు బరువు గల్గిన 5 బంగారు బిస్కెట్లు,అలమరలో పెట్టిన 18 తులాల బంగారు ఆభరణాలు దొంగలించబడ్డాయని గుర్తించారు.పోలీసులను ఆశ్రయించగా సీఐ కృష్ణతో పాటు ఎస్ఐలు క్లూస్ టీంతో వచ్చి విచారణ చేపట్టారు.వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఈ కరుణాకర్ రెడ్డి తెలిపారు.

## విధ్యదాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనుముల సోషల్ వేల్ఫేర్ పాఠశాల లో గ్రంధాలయం ఏర్పాటు

**ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకీర్ /నాగార్జునసాగర్ నియోజకవర్గం**






నల్గొండలోని ఎస్ ఎల్ బి సి లో గల సాగర్ నియోజకవర్గం అనుముల సోషల్ వేల్ఫేర్ పాఠశాల కం కళాశాల లో విద్యాదాన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో,విద్యార్థులకి గ్రంధాలయానికి సంబందించిన 200 పై చిలుకు వివిధ టైటిల్స్ పుస్తకాలు, బీరువా, ప్రింటర్,స్కనర్, 5 టేబుల్స్,20 చైర్స్ మొదలగున్నవి అందించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన వంగాల మేరీ కి కృతజ్ఞతలు తెలియజేశారు, విద్యాదాన్ కో ఫౌండర్ ఈదర లక్ష్మీ ప్రసన్న మన ప్రాంత ప్రజలకితమ సేవలు అందించడం అభినందనీయం అని,ఈకార్యక్రమంలో పాలుపంచుకున్న ఫౌండేషన్ సభ్యులు బుర్ల హరిత కి, రమేష్, సుధా, వెంకటేష్ ,శ్రీరామ్, చైతన్యకి, కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ రవిని, అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎసెల్బిసి ప్రాజెక్టు డి.ఏ. ఓ రవీందర్ రెడ్డి, యాదవ సంఘం నాయకులు మన్నెం శ్రీనివాస్ యాదవ్, కండగట్ల సందీప్ కుమార్, కళాశాల ఉపాధ్యాయ బృందం, లైబ్రేరీన్ మెరావత్ శ్రీను నాయక్, ఏ కే ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్**

**ప్రజా గొంతుక మార్చి 9 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్**



ములకలపల్లి మండల కేంద్రం లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో పాల్గొన్న ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్.ములకలపల్లి మండల మహిళా సోదరీమణుల కు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండలంలో వివిధ హెూదాలో కొనసాగుతున్న మహిళా ప్రజాప్రతినిధుల ను స్వయం సహాయక ఉద్యోగులను శాలువాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా తాండ్ర ప్రభాకర్ మాట్లాడుతూ మహిళలు అందరూ అన్ని రంగాలలో ముందు ఉండాలన్నారు.యుపిఎ ఒకటి ప్రభుత్వం లో 33 శాతం బిల్లు ఆమోదించిన ఘనత సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీ ది అన్నారు.రాష్ట్రం లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో మహిళలకు సంపూర్ణ హక్కులకై కృషి చేస్తుందన్నారు.అదే విధంగా నియోజకవర్గంలో మహిళల అందరికి పెద్ద అన్నగా యం యల్ ఎ జారె ఆదినారాయణ ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ఖాదర్ గాడి తిరుపతి రెడ్డి శనగపాటి రవి సురభి రాజేష్ తాటి భద్రం మహిళామణులు తదితరులు పాల్గొన్నారు.

## భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహెూత్సవంలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్

**ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మార్చ్ 8**





జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో నిర్వహించిన జాతర మహెూత్సవంలో పాల్గొని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి పూజలు నిర్వహించారు, గ్రామాల్లో జాతర పండుగలా నిర్వహించుకుని అందరూ ఒకచోట చేరడంతో ఆహ్లాదకర వాతావరణం చోటు చేసుకుంటుంది అన్నారు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా స్వామివారు చూడాలని ఆయన కోరినట్లు తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బీద,బడుగు బలహీన వర్గాల వారికి సరైన న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు ఆరు పథకాలతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, పూర్తిస్థాయిలో అమలవుతాయని ధీమా వ్యక్తం చేశారు జాతర నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్ ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ జనాబాయి, నరేష్, మహేందర్ రెడ్డి,మహేష్, ప్రతాప్ రెడ్డి,సత్యా నారాయణ యాదవ్, శ్రీశైలం యాదవ్, లక్ష్మణ్ యాదవ్,నర్సింలు యాదవ్, మహేందర్ యాదవ్, గ్రామ పెద్దలు, ప్రజలు, జాతర నిర్వాహకులు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు లేవు, నిరుద్యోగులకే ఉద్యోగాలు : మంత్రి సీతక్క






**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

మహిళలను రెచ్చగొట్టేలా కవిత దీక్షలతో డ్రామా చేస్తుందని గ్రామీణ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. శనివారం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి మంత్రి మీడియాతో మాట్లాడుతూ జీవో నెంబర్ 3 ప్రకారం అందరికీ ఉద్యోగ అవకాశాలు సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. గడిచిన 10 ఏళ్లు నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నది కేసీఆర్ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. పొద్దున లేస్తే బీఆర్ఎస్ పార్టీకి రేవంత్ రెడ్డిని తిట్ల దండకమే చేస్తే గొప్ప అవుతుందని భావిస్తూ విమర్శల పురాణం చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం గడిల పాలనకే పరిమితమైందని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యానికి పథకాలలో మహిళా ప్రాధాన్యతతో కూడుకున్నవని గుర్తు చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా బీఆర్ఎస్ పార్టీ కొత్త నాటకాలకు తినలేపుతుందని, ఎన్ని కుట్రలు చేసినా పట్టించుకోవాల్సిన అవసరం లేదని, 33 శాతం మహిళలకు విద్యా ఉద్యోగ రంగాలలో తప్పక ఈ ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా అల్వాల్ గ్రామంలో ఎడ్ల పందాలు





**గుండు లాగుడు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**

**ప్రతి సంవత్సరం ఆనవాయితీగా కొనసాగిస్తున్న ఆచారం**

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

పల్లెటూరులో పండగ వచ్చిందంటే ఇక సందడే సందడి. కొన్ని గ్రామాల్లో పూర్వీకుల నుంచి పండుగల సందర్భంగా పాటిస్తూ వస్తున్న కొన్ని ఆనవాయితీలుంటాయి. పండుగను పురస్కరించుకుని కొన్ని ఊళ్లలో కోడి, ఎడ్లు, పొట్టేళ్ల పందేలు నిర్వహిస్తూ ఉంటారు. అయితే ఇందులో కొన్ని చట్టవిరుద్ధమైనవీ ఉన్నాయి. కానీ ఎడ్ల పందేలు నిర్వహించడం మాత్రం తరాల నుంచి ఆనవాయితీగా వస్తోంది. తాజాగా రంగా రెడ్డి జిల్లా కేశంపేట మండలం ఆల్వాల్ గ్రామంలో మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని ఎడ్ల పందేలను మరియు గుండులాగుడు పోటీలను ఘనంగా నిర్వహించారు.ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పండుగ రోజున ఎంతో ఘనంగా ఎడ్ల పందేలను ఇక్కడ నిర్వహిస్తుంటారు. ఈ ఎడ్ల పందేల్లో పాల్గొనేందుకు చుట్టుపక్కల గ్రామాల రైతులు ఉత్సాహాన్ని చూపించారు. పోటీలను చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఈ పందేల్లో గెలిచిన ఎడ్ల జతకు మొదటి,ద్వితీయ బహుమతిగా నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేశంపేట జడ్పిటిసి మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ రంగారెడ్డి జిల్లా చైర్ పర్సన్ విశాల శ్రావణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ...

పూర్వీకులనుంచి ఆచారంగా వస్తున్న ప్రతి సాంప్రదాయాన్ని నేటితరం పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మనం జరుపుకునే ప్రతి పండుగ మన ఆచార వ్యవహారాల్లో మమేకమై మనకు ఒక సందేశాన్ని ఒక అర్థాన్ని ఇస్తూ ఉంటాయి పూర్వకాలంలో పశువులు లేనిదే వ్యవసాయం లేదు అందుకే మన పూర్వీకులు గొడ్డు గోదా పిల్లాపాప అని వ్యవహరిస్తూ ఉంటారు ఏరువాక పున్నమి రోజున ఎడ్లను మరి అలంకరించి వాటిని దైవంతో సమానంగా చూస్తూ ఉంటాం అలాంటిదే ఈ ఆచార వ్యవహారం కూడా శివరాత్రి పండుగను పురస్కరించుకొని ఈ ఎద్దుల పోటీలు బండలాగుడు కార్యక్రమాలు మన పూర్వీకుల నుండి ఆచారంగా వస్తున్నాయి కాబట్టి మన తరం తో పాటు మనకు రాబోయే తరాలను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ఎంపీటీసీ లంకల సురేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుగుణమ్మ,మరియు గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.

## మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాని కావడం కాయం

**-పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాలా శ్రీమాన్**

**తొర్రూర్ మార్చ్ 9(ప్రజా గొంతుక )**



తొర్రూరు పట్టణంలో స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన పోలింగ్ బూత్ అధ్యక్షులు,ఆపై స్థాయి కార్యకర్తల 'విజయసంకల్ప మహాసమ్మేళనం' సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈసమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాని కావడం కాయమని అన్నారు.కేంద్రం లో మరోసారి మోడీ సర్కార్ లక్ష్యం తో ఈనెల 12న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు,ఆపై స్థాయి కార్యకర్తల 'విజయసంకల్ప మహాసమ్మేళనం'ఏర్పాటు చేయడం జరిగింది అని,కేంద్ర హెూంశాఖ మంత్రి వర్యులు అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరై,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం కోసం పనిచేసే విధంగా దిశా నిర్దేశం చేస్తారు అని,బూత్ కమిటీ అధ్యక్షులు మరియు వివిధ మోర్చాల భాద్యులు,రాష్ట్ర, జిల్లా,మండల,పదాదికారులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు.

మహిళా దినోత్సవం సందర్భంగా వంట గ్యాస్ పై వంద రూపాయలు తగ్గించి మహిళలకు మోడీ కానుకగా అందించారు అని తెలిపారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ శ్రేణులు శక్తి వంచన లేకుండా పనిచేసి మూడో సారి అఖండ విజయం సాధించడం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈసమావేశంలో రాష్ట్ర,జిల్లా,మండల,శక్తి కేంద్రం ఇంచార్జీలు,బూత్ కమిటీ అధ్యక్షులు మరియు వివిధ మోర్చాల భాద్యులు అలిసేరి రవిబాబు,రచ్చ కుమార్,మంగళపల్లి యాకయ్య,పైండ్ల రాజేష్,గడల శేఖర్,గట్ల భరత్,ఆర్ . రాజకుమార్,కాగు నవీన్,గంధం రాజు,పప్పుశెట్టి సంతోష్,నూకల నవీన్, నడిగడ్డ సందీప్,జగదీష్, శ్రీనాథ్,నాగేష్ నాయక్,హరీష్, తూర్పాటి రమేష్,బి.రాజకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన పంటలను అంచనా వేసి ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ఇవ్వాలి పాలడుగు నాగార్జున

**ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ /నల్లగొండ**



ఎండిన పంటలు అంచనా వేసి ఎకరాకు పదివేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శనివారం మండల పరిధిలోని పలు గ్రామాలు అప్పాజీపేట, కంచనపల్లి, అనంతరం, కొత్తపల్లి, జి చెన్నారం గ్రామాలలో ఎండిన పంట పొలాలను పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి సాగుచేసిన పంట పొలాలు తమ కళ్ళముందే చేతికొచ్చే సమయంలో ఎండిపోయిన పొలాలను చూసి రైతులు అనేక ఆందోళనకు గురవుతున్నారని, ఇలాంటి క్లిష్టమైన పరిస్థితిలో రైతులు నిబ్బరంగా ఉండాలని రైతులను కోరారు. ఇలాంటి విపత్కర సమయాలలోనే రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్యలు నివారించడం కొరకు ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే ఎండిపోయిన పొలాలను పర్యవేక్షించి పంట నష్టం అంచనా వేసి రైతులకు నష్టపరిహారంగా ఎకరాకు పదివేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ముందు చూపుతో వ్యవహరించి ఎస్ఎల్బీసీ కాల్వకు నీళ్లు వదిలినట్లయితే ఎంతో కొంత భూగర్భ జలాలు పెరిగి పంటలు ఎండిపోకుండా ఉండడానికి దోహదపడేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . ఇప్పటికైనా రైతు ప్రభుత్వాలు అని చెప్పుకునే ఈ ప్రభుత్వాలు రైతుల పంటలను త్వరగా అంచనా వేసి నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐఎం మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, రైతులు పోషబోయిన యాదయ్య, దేప రామకృష్ణారెడ్డి, పోషవోని మల్లయ్య, కేతిపల్లి యాదయ్య, కల్లూరి రాములు, పోలే తానేష బకరం చిన్న, కాసర్ల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కలిసిన డాక్టర్ కత్తుల రవన్న



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకీర్ నాగార్జునసాగర్ నియోజకవర్గం
నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి నీ తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందిటీం డాక్టర్ కత్తుల రవన్న మాదిగ

## మంత్రి సురేఖ కు కృతజ్ఞతలు తెలిపిన పద్మశాలీలు



తరిగొప్పుల, ప్రజా గొంతుక న్యూస్

బచ్చన్నపేట మండలంలోని ప్రముఖ ప్రసిద్ధి పొందిన దేవస్థానం కోడవటూరు సిద్దేశ్వర స్వామి ఆలయ చైర్మన్గా పద్మశాలి కులానికి చెందిన కృష్ణకు ను నియమించి నందుకు మంత్రి కొండా సురేఖకు మరియు జనగామ డిసిసి ప్రెసిడెంట్ కొమ్మూరి ప్రతాపరెడ్డికి తరిగొప్పుల మండల పద్మశాలి కుల సంఘం నాయకులు కృతజ్ఞత తెలియజేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ... ప్రముఖ ప్రసిద్ధి చెందిన కొడవటూరు సిద్దేశ్వర స్వామి ఆలయం కు పద్మశాలి కులానికి చెందిన గాలి కృష్ణ నీ చైర్మన్గా నియమించడం గర్వంగా ఉందని వారు అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పద్మశాలిలకు పెద్దపీఠం వేయాలని కోరుకుంటున్నామని అన్నారు. పదవి బాధ్యతలు చేపట్టిన కృష్ణకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ నిత్యానందం, గోరింతల వీరన్న, మచ్చ యాదయ్య, మాదాసు బిక్షపతి, తలకొక్కల రవి మచ్చ చిన్న యాదయ్య అంకం అనదం సత్తయ్య, కృష్ణ, పాము సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్





ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మార్చ్ 9

జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో నిర్వహించిన జాతర మహోత్సవంలో పాల్గొని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి పూజలు నిర్వహించారు, గ్రామాల్లో జాతర పండుగలా నిర్వహించుకుని అందరూ ఒకచోట చేరడంతో ఆహ్లాదకర వాతావరణం చోటు చేసుకుంటుంది అన్నారు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా స్వామివారు చూడాలని ఆయన కోరినట్లు తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బీద,బడుగు బలహీన వర్గాల వారికి సరైన న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు ఆరు పథకాలతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, పూర్తిస్థాయిలో అమలవుతాయని ధీమా వ్యక్తం చేశారు జాతర నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్ ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ జనాబాయి, నరేష్, మహేందర్ రెడ్డి,మహేష్, ప్రతాప్ రెడ్డి,సత్యా నారాయణ యాదవ్, శ్రీశైలం యాదవ్, లక్ష్మణ్ యాదవ్,నర్సింలు యాదవ్, మహేందర్ యాదవ్, గ్రామ పెద్దలు, ప్రజలు, జాతర నిర్వాహకులు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా శివరాత్రి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

మహా శివరాత్రి వేడుకలు స్తానిక గాంధీ పార్క్ లో 50 వ వార్షిక వేడుకల్లో బాగంగా శ్రీ అన్నపూర్ణ , కాశీ విశ్వేశ్వర స్వామి వారి కళ్యాణం ఘనంగా ఉత్సవ నిర్వహకులు ఉప్పలకృష్ణ కుసుమ ,అశోక్ కుమార్ పద్మ ,దంపతులు నిర్వహించారు.సాయంత్రం శోభా యాత్ర నిర్వహించి అనంతరం ఎదురుకొళ్ళు కార్యక్రమం నిర్వహించారు. అటు తర్వాత కళ్యాణం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు దంపతులు వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం దంపతులు,దేవాలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బోబ్బిల్ల మురళి దంపతులు,సభ్యులు కామిశెట్టి చంద్రశేఖర్ దంపతులు,గుర్రం వెంకటేశం దంపతులు,పోలోజు శ్రీలత శ్రీనివాస్,తూర్పాటి శంకర్ పట్టణ కౌన్సిలర్స్ పొలోజు శ్రీధర్, తాడూరి పరమేష్,కామిషెట్టీ శైలజ, పురప్రముఖులు మంచికంటీ భాస్కర్,ఎం సత్యనారాయణ,జి సురేందర్ రెడ్డి,డి ప్రకాశ్,పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న సీతక్క





ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు : వేంకటాపూర్ మండలం పాలంపేట లోని శ్రీ రామప్ప రామలింగేశ్వర స్వామి ఆలయంలో , ములుగు జిల్లా కేంద్రంలోని శివాలయం లో మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొని సాంస్కృతిక నాట్య ప్రదర్శనలను తిలకించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ,జిల్లా బ్లాక్, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు ,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మేడారం లో పారిశుధ్యం పడకేసింది

### -జాతర ముగిసి 15 రోజులైన పట్టించుకోని అధికారులు.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు : మేడారం మహా జాతరలోని పరిసర ప్రాంతాలలో వనదేవతల భక్తులు వదిలిన వ్యర్ధ పదార్థాలు కుళ్ళి దుర్గంధం వెదజల్లుతుంది. పారిశుధ్యం పనులు పడికేశాయి, సంబంధిత అధికారులు, పాలన అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర ముగిసి నేటికీ 15 రోజులు అవుతున్న గ్రామంలో ఎక్కడి వ్యర్ధ పదార్థాలు అక్కడే ఉండడం తో మేడారం వచ్చే భక్తులు, గ్రామస్తులు ముక్కులు మూసుకుంటున్నారు. కొంతమంది దుర్వాసన భరించలేక స్థానికులు గ్రామం నుండి దూర ప్రాంతాలకు వెళుతున్నారు. ఫిబ్రవరి 21 నుండి 24 వరకు తెలంగాణలో ములుగు జిల్లా లోని తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో ఆదివాసి కుంభమేళా శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతల మహా జాతర అత్యంత వైభవంగా కోటిన్నర భక్తుల రాకపోకలతో మేడారం మహా జాతర కోలాహలంగా జరిగింది. అయితే జాతరకు వచ్చిన భక్తులు మేకలు, కోళ్లు అనేక విధాలుగా వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. మేకలు, కోళ్ల వ్యర్ధాలను ఎక్కడపడితే అక్కడే వదిలేయడంతో ఆ వ్యర్ధాలు కుళ్ళి దుర్వాసన వస్తుంది. అంతేకాకుండా ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, కవర్స్ లతో మేడారం చుట్టుపక్కల ఉన్న పరిసర ప్రాంతాలలో ఎక్కడికక్కడే పేరుకు పోయాయి. అదేవిధంగా జంతు కళేబాలతో కుళ్ళి కంపు కొడుతున్నాయి. మేడారం గ్రామంలోని సమీప పంట పొలాలలో ఎక్కడివి అక్కడే ఉండి వ్యవసాయం చేసు కోకుండా పోవడం తో రైతులు ఆందోళన చెందుతున్నారు. జాతర సమయంలో పంట పొలాల్లో తాత్కాలికంగా వెలిసిన కర్ర బొంగుల గుడారాలలో వదిలి వెళ్ళిన జంతువుల వివిధ వ్యర్ధ పదార్థాలతో తమ పంట పొలాలు నాశనం అయ్యాయని రైతులు ఆవేదన చెందు తున్నారు. అంతేకాకుండా పంట పొలాల్లో ఉన్న వ్యర్థ పదార్థాలను,చెత్తాచెదారాలను, కర్ర బొంగుల గుడారాలను తొలగించి తమ వ్యవ సాయాన్ని కొనసాగించాలా చూడాలన్నారు. ఎకరం భూమి శుభ్రం చేయడానికి 20వేల వరకు ఖర్చు అవుతుందని, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తమ పంట భూములలోకి తాము దుర్వాసన కారణంగా వెళ్లలేని పరిస్థితి నెలకొందని పంట భూముల ప్రాంతమంతా కుళ్ళిన పదార్థాలతో, కంపు కొడుతున్నాయని ఆందోళన చెందుతున్నారు.

మేడారం మహా జాతర కోసం పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నాలుగు వేల మంది పారిశుధ్య కార్మికులను కేటాయించింది జాతర సందర్భంగా ఇంతమంది పారిశుధ్య కార్మికులను కేటాయించినా ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయి ఉండడం గమనార్హం. అయితే మేడారం మహా జాతర ముగిసి నేటికి 15 రోజులు గడిచినప్పటికీ ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయింది. ముఖ్యంగా మేడారం గ్రామంలోని షాపుల వద్ద శానిటేషన్ పనులను సరిగా చేయకపోవడం వలన ఈగల బెడద తీవ్రంగా మారింది. ప్రస్తుతం మేడారం గ్రామం పారిశుధ్యం కోసం 60 మందితో శుభ్రం చేస్తున్నట్లుగా సిబ్బంది చెబుతున్నారు మేడారంలో కుప్పలు కుప్పలుగా పేరుకుపోయిన చెత్తను 60 మందితో క్లీనింగ్ చేస్తే ఎప్పటికీ వరకు మేడారం గ్రామ చుట్టు పరిసర ప్రాంతాలు ఎప్పుడూ శుభ్రం అవుతాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మేడారం గ్రామం మొత్తం శుభ్రం చేయించి మమ్మల్ని కాపాడాలని ములుగు నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను, జిల్లా కలెక్టర్ లను గ్రామస్తులు కోరుతున్నారు.

# అలంపూర్ లో వైభవంగా శ్రీ స్వామి అమ్మవార్ల రథోత్సవం





### -కొనసాగుతున్న మహా కుంభాభిషేక మహాశివరాత్రి మహోత్సవాలు.


ప్రజా గొంతుక గద్వాల టౌన్..................

ఐదవ శక్తిపీఠం, దక్షిణ కాశీ, శ్రీశైల పశ్చిమ ద్వారం, తెలంగాణలో ఏకైక శక్తిపీఠం అయిన అలంపూర్ లో మహా కుంభాభిషేక , మహాశివరాత్రి మహోత్సవ కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం నాటికి ఆరవ రోజుకు చేరాయి, మొదటిరోజు సోమవారం నాటి నుండి ప్రారంభమైన మహా కుంభాభిషేక, మహాశివరాత్రి మహోత్సవ కార్యక్రమాలు శనివారం నాటికి ఆరవ రోజుకు చేరాయి .మొదటి రోజైన సోమవారం నాడు . శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల దేవాలయాల సముదాయంలో శ్రీ మహాగణపతి పూజ, పుణ్యాహ వాచనం, ఆచార్యది రుత్విగ్వరణము, రక్షాబంధనం, పంచగవ్య ప్రాశన, నాంది దేవత ఆహ్వానం, యాగశాల ప్రవేశం, అంకురార్పణ, అగ్ని మథనము, అగ్ని ప్రతిష్టాపన, వాస్తు, క్షేత్రపాలక, చతు షష్టి యోగిని, నవగ్రహ, సర్వతోభద్ర మండల దేవత ఆహ్వానం, వాస్తు హోమం, వాస్తు పర్యాగ్ని కరణము తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రెండవ రోజు అయిన మంగళవారం నాడు చతుర్వేద పారాయణములు, మూలమంత్ర హోమములు, రుద్ర హోమములు, చండీ హోమములు, నీరాజన మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వినియోగం. సాయంత్రం చతుర్వేద పారాయణం, పంచసూక్త హోమములు, నీరాజనం మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వినియోగము తదితర కార్యక్రమాలను నిర్వహించారు. మూడవ రోజు అయిన బుధవారం నాడు ఉదయం నుంచి చతుర్వేద పారాయణం, మూల మంత్ర హోమములు, రుద్ర హోమములు, చండీ హోమములు, సాయంత్రం పంచసూక్త హోమములు, మూలమంత్ర హోమములు, నీరాజన మంత్ర పుష్ప, తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. నాలుగవ రోజైన గురువారం చతుర్వేద పారాయణం, మూలమంత్ర హోమములు, రుద్ర హోమములు, నీరాజనా మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వినియోగం, సాయంత్రం ధ్వజారోహణం కార్యక్రమం నిర్వహించారు. ఐదవ రోజైనా శుక్రవారం నాడు ఎంతో ఘనంగా మహా కుంభాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇతర పూజాది కార్యక్రమాలతో పాటు ఆరవ రోజుశనివారం శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగ గా రంగ రంగ వైభవంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులు శ్రీ స్వామి అమ్మవార్ల నామ స్మరణతో కళ్యాణాన్ని కనులారా తిలకించారు. శనివారం ఇతర పూజాది కార్యక్రమాలతో పాటు రాత్రి రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ రథోత్సవం పై ఉన్న శ్రీ స్వామి అమ్మవార్లను భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటున్నారు. ఈ రథోత్సవాన్ని కనులారా తిలకిస్తున్నారు.ఈ కార్యక్రమాలు ఆలయ ఈవో పురేందర్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ చిన్న కృష్ణయ్య లతోపాటు ఆలయ పూజారులు ,పాలకమండలి సభ్యులు, సేవా సమితి సభ్యులు తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. మహా కుంభాభిషేక , మహాశివరాత్రి మహోత్సవ కార్యక్రమాల సందర్భంగా వందలాదిగా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తూ శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం తో పాటు భక్తులు ఈ మహా కుంభాభిషేక , మహాశివరాత్రి మహోత్సవ కార్యక్రమాలను కనులారా తిలకిస్తున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలతోపాటు వనపర్తి. కర్నూలు, రాయచూరు జిల్లాల పరిధిలోని ఆయా ప్రాంతాలకు చెందిన భక్తులు తరలివస్తున్నారు. హైదరాబాద్, అటు కర్ణాటక ప్రాంతం నుంచి సైతం భక్తులు స్వామి అమ్మవారి దర్శనం కోసం వచ్చి వెళుతున్నారు. భక్తుల రాక బాగా పెరిగిపోయింది. స్వామి అమ్మవారి దర్శనాలకు వచ్చిన భక్తులు క్యూ లైన్ లో దర్శనాలకు వెళ్లారు. ఈ ఉత్సవాల సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

# శ్రీ శైలంలో తొమ్మిదవ రోజుకు చేరిన మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

ప్రజా గొంతుక గద్వాల టౌన్.............

. శ్రీశైల క్షేత్రంలో మహా శివరాత్రి సందర్భంగా బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలు శనివారం నాటితో తొమ్మిదవ రోజుకు చేరాయి. శ్రీశైల దేవాలయాలు, దేవాలయం వెళ్లే మార్గాలు అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. దేవాలయాలు దేవాలయ ప్రాంగణాలు రాత్రి వేళల్లో రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణలతో శోభాయామనంగా వెలిగిపోతున్నాయి. రంగురంగుల విద్యుత్ దీపాలతో శ్రీ స్వామి అమ్మవార్ల చిత్రాలు, వినాయకుడి తదితర చిత్రాలను రంగురంగుల విద్యుత్ దీపాలతోఏర్పాటు చేశారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా చండీశ్వర పూజ, మండపారాధన, కలశార్చన, పంచావరణార్చనలు, జపాలు, రుద్ర పారాయణలు, లోక కళ్యాణం కోసం రుద్ర హోమం, చండీ హోమం నిర్వహించారు. అనంతరం రతంగ దేవతా పూజ, రతాంగ దేవత హోమం, తరువాత రథోత్సవం ను నిర్వహించారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో వందలాదిగా భక్తజనులు శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించిన రథం పై ఉంచి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంకాల అర్చనలు, రుద్ర పారాయణములు, సాయంకాల హోమం లు జరిగాయి. శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవ కార్యక్రమంలో భాగంగా సాంప్రదాయ, జానపద కళారూపాల ప్రదర్శన, దేవస్థానం దక్షిణ వైపున ఉన్న నిత్య కళారాధన వేదిక, పుష్కరణి వద్ద ఉన్న వేదిక, శివ దీక్ష శిబిరం వద్ద ఉన్న వేదిక ల ద్వారా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ జరిగింది, రాత్రి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వార్ల తెప్పోత్సవం కన్నుల పండుగ గా ప్రారంభమైంది. పుష్కరిణిలో నిర్వహిస్తున్న శ్రీ భ్రమరాంభిక మల్లికార్జున స్వామి వార్ల తెపోత్సవమును వేలాదిగా భక్తులు



కన్నుల పండుగగా తిలకిస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శివ స్వాములు తమ దీక్షను శ్రీశైలంలో సామి అమ్మవార్ల సమక్షంలో పూర్తి చేసుకుంటున్నారు. శివ స్వాముల రాక ఇతర భక్తుల రాకతో శ్రీశైలం పరిసర ప్రాంతాలు సైతం మొత్తం భక్తులతో నిండిపోయాయి. భక్తులు శ్రీశైలంలో శివరాత్రి రోజు రాత్రి జరిగే కార్యక్రమాలతో పాటు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం కోసం వేలాదిగా శ్రీశైలం తరలి వచ్చారు. అటు కాలి నడక, ఇటు వాహనాల ద్వారా శ్రీశైలం వచ్చే భక్తుల సంఖ్య వేల సంఖ్యలో పెరుగుతూ వచ్చింది.

# రథం బండి వితరణ







ప్రజా గొంతుక న్యూస్ కొల్లాపూర్ ఇన్చార్జి మార్చి 09:-

చిన్నంబాయి మండలంలోని వెల్లటూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ రావు మహా శివరాత్రి సందర్భంగా నంద్యాల జిల్లా,నందికొట్కూరు మండలం,మల్యాల గ్రామంలో జరుగుతున్నటువంటి జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి జాతరకు రథోత్సవాన్ని బహూకరించిన కొత్త కళ్యాణ్ రావు స్వాతి దంపతులు, మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా జాతరకు సొంత ఖర్చులతో 15 లక్షల రూపాయలతో రథోత్సవాన్ని బహుకరించారు,కొత్త కళ్యాణ్ రావు స్వాతి దంపతులు రథం బండిని ప్రారంభించి వేద పండితుల ద్వారా ఆశీర్వాదం పొందారు,అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, కొత్త కళ్యాణ్ రావు దంపతులకు శాలువాతో ఘనంగ సన్మానం చేసి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు,హిందూ సాంప్రదాయానికి కట్టుబడి ఎన్నో దేవాలయాలకు తన వంతు ఆర్థిక సాయం అందజేశారు,నేడు మాల్యాల గ్రామంలోని ప్రజలు చాలా ఆనందంగా ఉందని,ఆ భగవంతుని ఆశీస్సులు మల్యాల గ్రామ ప్రజల పైన ఎల్లప్పుడూ ఉండాలని గ్రామస్తులు తలపెట్టిన పనులు సజావుగా ముందుకు సాగాలని ఆయన మనస్పూర్తిగా భగవంతుని వేడుకున్నారు,ఈ కార్యక్రమంలో కొత్త కళ్యాణ్ రావు స్వాతి దంపతులు కుటుంబ సభ్యులతో పాటు చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మల్యాల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

## మానవత్వం చాటుకున్న భారత జాగృతి ములుగు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పోరిక రవీందర్.



ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామమునకు చెందిన వి6 రిపోర్టర్ రమేష్ గత కొద్ది నెలలుగా ఇంట స్టేనల్ క్యాన్సర్ తో బాధపడుతూ హైదరాబాదులో చికిత్స తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న భారత జాగృతి ములుగు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పోరిక రవీందర్ వారి స్వ గృహానికి వెళ్లి అతనిని పరమర్శించి మనో ధైర్యం నింపారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. డాక్టర్ రవీందర్ ను ఆర్థిక సాయం అందించినందుకు గ్రామ ప్రజలు పలువురు అభినందించారు.

## పలు మండలాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు నియామకం

ప్రజా గొంతుక/ జనగామ



జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకుజనగాం మండల ఇన్చార్జిగా లింగాల నర్సిరెడ్డి ని,తరిగొప్పుల మండల ఇంచార్జ్ గా వగలబోయిన యాదగిరి గౌడ్ ని,బచన్నపేట మండల ఇంచార్జ్ గా నూకల బాల్ రెడ్డి నినియమించడం జరిగింది, మరియు ఆయా మండలం లోని అన్ని గ్రామాలకు గ్రామశాఖ అధ్యక్షులను ప్రకటించడం జరిగింది ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు దక్కుతుంది అని భరోసా ఇచ్చి ఏ ఆపదలో నైన ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ను ఇచ్చారు.




## బీఆర్ఎస్ని వీడిన మాజీ ఎంపీ సీతారాం నాయక్

ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు : తాను పార్టీ మారనున్నట్లు వస్తున్న వార్తలపై మాజీ ఎంపీ సీతారాం నాయక్ స్పందించారు. బీ ఆర్ ఎస్ పార్టీలో తనకు గుర్తింపు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తనను బీజేపీలోకి ఆహ్వానించారని తెలిపారు. 'ఇక నేను నిర్ణయం తీసుకున్నాను. నన్ను గుర్తించే పార్టీలోనే చేరుతా అని ప్రకటించారు. మహబూబాబాద్ ఎంపీ టికెట్ ఆశిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.

## రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి





వనదుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టిన నర్సాపూర్ ఎమ్మెల్యే

పాపన్నపేట ప్రజా గొంతుక న్యూస్

ఏడుపాయల వనదుర్గామాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడి, పశు సంపద వృద్ధి చెంది ఆర్థికాభివృద్ధిని సాధించాలని ఆ వనదుర్గమ్మను వేడుకున్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. వనదుర్గామాత సన్నిధిలో కనుల పండువగా సాగుతున్న మహా జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం ఏడుపాయలకు విచ్చేశారు. ఆమెకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ పాలకమండలి చైర్మన్ బాలా గౌడ్, ఆలయ కార్యనిర్వాహణాధికారి మోహన్ రెడ్డి ఆమెను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఆమె వెంట జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, స్థానిక తహసీల్దారు లక్ష్మణ్ బాబు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# చైర్మన్, వైస్ చైర్మన్ ల సన్మాన మహోత్సవంలో పాల్గొన్న:ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెలు మండలంలో వివిధ గ్రామాలల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామంలో నూతన యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ కు రూ,,10 లక్షల రూపాయలతో అలాగే అంతర్గత సీ.సీ రోడ్డు నిర్మాణానికి రూ,,5 లక్షల రూపాయల నిధులతో పోచమ్మ ఆలయం వద్ద నూతన బోర్వెల్ మోటార్ మండల 15 టిహెచ్ ఫైనాన్స్ 2.11 లక్షల రూపాయల నిధులతో నూతన రెడ్డి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ,,10 లక్షల రూపాయల నిధులతో

అదేవిధంగా హరిపురం గ్రామంలో నూతన అంతర్గత సీ.సీ రోడ్డు రూ,,5 లక్షల రూపాయల నిధులతో

కొలనూర్ గ్రామంలో నూతన అంతర్గత సీ.సీ రోడ్డు రూ,,10 లక్షల రూపాయల నిధులతో రూపునారాయణపేట గ్రామంలో నూతన యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ రూ,,10 లక్షల రూపాయల నిధులతో కనగర్తి గ్రామంలో నూతన అంతర్గత సీ.సీ రోడ్డు నిర్మాణం కోసం రూ,,10 లక్షల రూపాయల నిధులతో ఓదెల మండల కేంద్రంలో నూతన అంతర్గత రూ,,15 లక్షల రూపాయల నిధులతో నిర్మించే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,, గ్రామాల్లో ప్రజల కోసం అన్ని రకాల మౌలిక వసతులు కల్పించినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేశారని మిగతా గ్యారంటీలు విడతల వారిగా అమలు చేస్తామని అన్నారు. ఈనెల 11 నుండి గృహలక్ష్మి పథకంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ప్రక్రియ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని నియోజకవర్గంలోని అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇండ్లు మంజూరు చేస్తామని గ్రామాలలో మౌలిక వసతుల



కొరకు మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని వారన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి. సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి. ఎంపీడీవో జి తిరుపతి. నాయకులు. ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ కాంట్రాక్టర్ విజేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ లు అంబాల కొమురయ్య పిట్టల రవికుమార్ ఎంపిటిసిలు గోపు లావణ్య నారాయణరెడ్డి బోడకుంట లక్ష్మి చిన్నస్వామి రాగిడి రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్లు అంకం రమేష్ పడాల రాజు పుప్పాల శంకర్ మాజీ ఎంపిటిసిలు బోడకుంట శంకర్ చొప్పరి సారమ్మ రాజయ్య సామ ఢిల్లీ శంకర్ బైరి రవి వంగ శ్రీనివాస్ కంకణాల భాస్కర్ రెడ్డి బండారి శ్రీనివాస్ నీర్ల శ్రీనివాస్ రౌతు మనోజ్ క్రాంతివీర్ నోముల సాగర్ రెడ్డి ఐలయ్య కసిరెడ్డి మహేందర్ రెడ్డి గుంటి సదయ్య గుగులోత్ నిమ్మ గోపతి సదానంద%శీ% నాగపురి రవి గడిగొప్పుల మీనుగు సంతోష్ రాపల్లి రాజయ్య గొర్ల శ్రీనివాస్ మార్క సతీష్ దొడ్డే శంకర్ కొండ్ర లక్ష్మణ్ రేగుల సదానందం రాచర్ల రాకేష్ గాజుల శివశంకర్ ఆయా గ్రామాల మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం పరిపాలన దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/కొల్లాపూర్ ఇంఛార్జి/మార్చి 09:-



చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాల కొప్పునూరు (%ూజ%) యందు ఈరోజు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా %ఱజూ% గా గిరీష్ కుమార్, %వీజూ% గా హరి కిరణ్, %ఎవీ% గా హేమామాలిని మరో 15 మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు...

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు %ఖ%. శివశంకర్, ఉపాధ్యాయులు మస్రిన్ బేగం, కృష్ణకుమారి, రవితదితరులు పాల్గొన్నారు...

# హిందు ధర్మాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నది....

ఆధ్యాత్మికవేత్త డాక్టర్ భాస్కరయోగి

**కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ :**

పిఎన్పిఎస్ ఆధ్వర్యంలో హిందూ బంధువుల మరియు భజన భక్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండ వెలికిచర్ల గ్రామ పరిధిలో ఉన్న శ్రీ పంబండ రామలింగేశ్వర స్వామి ఆలయం దగ్గర మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి పిఎన్పిఎస్ ఆధ్వర్యంలో భజన భక్తుల మరియు హిందూ బంధువుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా డాక్టర్ భాస్కర్ అయెగి మాట్లాడుతూ హిందు సమాజాన్ని తట్టి లేపే వ్యక్తుల్లో భజన భక్తులు ముందుంటారని అన్నారు. అదేవిధంగా మహాశివరాత్రి సందర్భంగా శివుడి గురించి మరియు ఆధ్యాత్మికం హిందూ ధర్మం గురించి సంస్కృతి సాంప్రదాయాల ప్రతి ఒక్కరు పాటించాలని సూచించడం జరిగింది. మరియు అయోధ్యలో వెలసిన రామ మందిరం గురించి రాముడి గురించి కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బూనేటి కిరణ్,బొలసని భీమిరెడ్డి,పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు



చంద్రలింగం,సాయికిరణ్,మైపాల్, బండి వెలికిచర్ల ఎంపీటీసీ జ్యోతి శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ రాములు, అంజలి గౌడ్,సంగం శ్రీనివాస్,పండరి భజన మండలి భజన భక్తులు మరియు కుల్కచర్ల స్నేహ కళా భజన మండలి, నిత్యానంద భజన మండలి, పేద గ్రామాల ప్రజా ప్రతినిధులు శివ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

కొనసాగుతున్న కోటిలింగాల జాతర




కారేపల్లిమార్చి9
కారేపల్లి మండలం కోటిలింగాల జాతర రెండోవ రోజు శనివారం కూడా సాగుతుంది. కారేపల్లి, ఇల్లందు మండలాలకు చెందిన భక్తులు కోటిలింగాల జాతరకు వచ్చి శివున్ని దర్శించుకున్నారు. గతంలో కంటే ఈ సారి ఆలయ చైర్మన్ చీమల కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కారేపల్లి మండలానికి చెందిన భక్తులు కోటిలింగాల చేరుకోవటానికి ఇబ్బందులు పడుతూ శివయ్యను దర్శించుకున్నారు. వచ్చే ఏడాది కల్లా సింగరేణి కాలరీస్ సంస్థ, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ హామీ మేరకు రహదారి, బ్రిడ్జి నిర్మాణం జరిగితే జాతంకు వేలాది మంది రావటానికి అవకాశం ఉంటుందని ఆలయ చైర్మన్ చీమల కృష్ణ తెలిపారు.

# మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నూకల బాల్రెడ్డి

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా , బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నూకల బాల్రెడ్డి ని నియమిస్తూ జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాలు జారీ చేయగా నియామక పత్రాన్ని టి పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాసరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలింపూర్ ,పాకాలకర్ణాకర్ ,బచ్చన్నపేట టౌన్ మహాత్మ చారి, బండ నాగారం శ్రీధర్ రెడ్డి ,బసిరెడ్డిపల్లి కనకయ్య, బోనకొల్లూర్ స్వామి, చిన్నరామచర్ల కర్ణాకర్ రెడ్డి, దబ్బకుంటపల్లి శ్రీనివాస్ రెడ్డి, గంగాపురం నర్సింలు, గోపాల్ నగర్ గణపురం నాగేష్, ఇటికలపల్లి కిష్టయ్య, కట్కూర్ నరసింహులు, కేసిరెడ్డిపల్లి రమేష్, కోడువా టూర్ శ్రీనివాస్, కొన్నే సిద్ధిరాములు, లక్ష్మాపూర్ ప్రవీణ్ ,లింగంపల్లి సత్తయ్య, మన్సాన్పల్లి సత్తయ్య, నాగిరెడ్డిపల్లి రాములు, నక్కవానిగూడెం ఐలయ్య, నారాయణపురం శ్రీనివాస్, పడమటి కేశవాపూర్ సంతోష్ రెడ్డి, పోచన్నపేట శ్రీధర్, రామచంద్రపురం ఆంజనేయులు, సాల్వాపూర్ వెంకటేష్, తమ్మడపల్లి శ్రీనివాస్ రెడ్డి, వివిఎస్ ఆర్ నగర్ సురేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులుగా





నియమిస్తున్నట్లు తెలియజేశారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నూకల బాల్రెడ్డి మాట్లాడుతూ నా నియమకానికి కృషి చేసిన డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. డిసిసి అధ్యక్షులు ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గ్రామీణ ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేస్తానని, రానున్న ఎన్నికలలో మండలం నుండి భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.




# సింగరేణిలో పైరవీల జోరు

మంచిర్యాల, మార్చి 9 : ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి రాజకీయ చట్రంలో ఇరుక్కొని విలవిల్లాడుతోంది. సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే ప్రతీ పనిలోనూ రాజకీయ జోక్యం రోజురోజుకూ పెరుగుతోంది. నాయకుల అండదండలున్న కార్మికులు జూనియర్లు అయినా తమకు అనుకూలంగా పనులు చక్కబెట్టుకుంటున్నారు. సీనియారిటీతో సంబం ధం లేకుండా విధుల్లో మార్పులు చేయించుకుంటున్నారు. దీంతో సీనియా రిటీ ఉండి, అన్ని అర్హతలున్న కార్మికుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయా రైంది. పైరవీల కారణంగా అధికారి నుంచి కిందిస్థాయి కార్మికుడి వరకు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

## నిబంధనలకు విరుద్ధంగా విధులు....

సింగరేణిలో సర్ఫేస్ పోస్టింగుల్లో నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అండర్ గ్రౌండ్‌లో పని చేస్తూ అనారోగ్యం పాలైన వారు, సీనియర్లు సర్ఫేస్‌లో విధులు నిర్వహించేం దుకు అర్హులు. వీరిని ప్రాజెక్టు అధికారి, జనరల్ మేనేజర్ కార్యాలయాల్లో లైట్ జాబ్ పనుల్లో నియమించే వారు. ప్రస్తుతం ఆ నిబంధనలేవీ అమ లు కావడం లేదు. పలుకుబడి ఉన్న వాళ్లను అందలం ఎక్కిస్తున్నారు. విధుల్లో చేరి రెండు, మూడు నెలలు గడవని జూనియర్లకు సైతం సర్ఫేస్ జాబ్‌లు విరివిగా లభిస్తుండటమే దీనికి నిదర్శనం. గతంలో ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు కార్మికులకు లైట్ జాబ్ కోరుతూ అధికారులకు ఉత్తరాలు రాసేవారు. దానిని పరిశీలించిన అధికారులు తదుపరి చర్యల నిమిత్తం కొత్తగూడెంలోని ప్రధాన కార్యాలయానికి పంపేవారు. అక్కడ పరిశీలించిన ఉన్నతాధికారులు కార్మికుని స్థితిగతులు, ఆరోగ్యం వివరాలు పరిగణనలోకి తీసుకుని న్యాయం అనిపిస్తేనే సర్ఫేస్‌కు బదలాయిస్తూ ఆదేశాలు జారీ చేసేవారు. లేని పక్షంలో తిరస్కరిస్తూ మరికొంత సమయం పడుతుందని నేరుగా కార్మికునికే ప్రత్యుత్తం అందేది.

## సామాన్యులకు అందని న్యాయం

ప్రస్తుతం సింగరేణిలో అర్హతల కంటే రాజకీయ బలం ఉంటేనే పనులు అయ్యే పరిస్థితి నెలకొంది. పైరవీల కారణంగా సామాన్య కార్మికులు, అర్హతలున్న వారికి తీవ్ర నష్టం జరుగుతోంది. ప్రజాప్రతినిధుల వద్దకు సామాన్య కార్మికుడు వెళ్లలేని పరిస్థితి. అదే పలుకుబడి ఉన్న వాళ్లకు పెద్దపీట వేస్తున్నారు. ఈ కారణంగా సంస్థలో వ్యవస్థ మొత్తం దెబ్బతిం టుండగా, మీడియేటర్ వ్యవస్థ రూపు దిద్దుకుంటోంది. ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్లలేని పరిస్థితి ఉన్న కార్మికులను చేరదీస్తున్న మధ్యవర్తులు నాయకుల పేరు చెప్పి దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో లైట్ జాబ్‌కు లక్ష వరకు వసూలు చేస్తూ సర్ఫేస్ అవకాశాలు కల్పి స్తున్నట్లు బహిరంగంగా ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉండగా, రాజకీయ ప్రభావం చూపే కార్మికులపై చర్యలు



ఉంటాయని, కంపెనీ స్టాండింగ్ ఆర్డర్‌లో స్పష్టం ఉంది. పైరవీలు చేసినట్లు రుజువైతే రికార్డుల్లో నమోదు చేయడం ద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు పడాల్సి వచ్చేది. ఈ నిబంధన ఆఫీసర్లకు సీరియస్‌గా ఉండేది. అయితే గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ హయాంలో సైతం అదే పద్ధతి కొనసాగడంతో సామాన్య కార్మికులకు న్యాయం జరగడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## డిప్యుటేషన్ పేరుతో బదిలీలు

అండర్ గ్రౌండ్ కార్మికులను నేరుగా సర్ఫేస్‌కు బదిలీ చేసే వెసలుబాటు లేదు. అలా బదిలీ చేయాలంటే బలమైన కారణం ఉండాలి. దానికి భిన్నంగా డిప్యుటేషన్ పేరుతో సర్ఫేస్ బదిలీలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అనేక మంది అర్హతలేని జూనియర్లు డిప్యూటేషన్ పేరుతో సర్ఫేస్ పోస్టులు కొట్టేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. డిప్యుటేషన్ అవకాశం మూడు నెలలకు మించి కల్పించరాదు. అలా కల్పిస్తే అది పర్మినెంట్ పోస్టింగ్ గానే పరిగణిస్తారు. అయితే సింగరేణిలో మాత్రం డిప్యూటేషన్ పేరుతో సంవత్సరాలుగా పాతుకుపోతున్న వారు అనేక మంది ఉన్నారు. ఒకవేళ పీఎం, జీఎం కార్యాలయాల్లో సిబ్బంది అవసరమైన పక్షంలో ఖాళీల వివరాలతో కూడిన నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంటుంది. ఆయా పోస్టులకు సీనియారిటీ ప్రాతిపదికన అండర్ గ్రౌండ్ నుంచి వర్కర్లను ఎంపిక చేయాల్సి ఉంటుంది. అనారోగ్యం బాగాలేని వారు కూడా ఈ పోస్టులకు అర్హులు. అయితే అందుకు భిన్నంగా పలుకుబడి ఉన్న కార్మి కులకు పోస్టింగులు ఇస్తున్నారు. ఈ కారణంగా అర్హతలున్న సీనియర్ కార్మికులు, ట్రామర్, కోల్‌కట్టర్‌లు దశాబ్దాలుగా అండర్ గ్రౌండ్‌లోనే మగ్గాల్సి వస్తోంది. ట్రామర్, కోల్‌కట్టర్ విధులను సంస్థలో అత్యంత ప్రధానమైనవిగా భావిస్తారు. ప్రస్తుతం ఆ పోస్టులకు విలువ లేకుండా పోయిందనే చెప్పాలి. అండర్ గ్రౌండ్ మైన్‌లో ఆయా పదోన్నతులు తీసుకునేందుకు జూనియర్లు ముందుకు రావడం లేదు. ప్రమోషన్ తీసుకుంటే అండర్ గ్రౌండ్‌లోనే మగ్గాల్సి వస్తుందనే ఉద్దేశ్యంతో నిరాకరిస్తున్నట్లు తెలుస్తోంది. అదే పలుకుబడి ఉపయోగిస్తే వెంటనే సర్ఫేస్‌కు వెళ్లవచ్చనే ఉద్దేశ్యంతోనే పదోన్నతులు వద్దనుకుంటున్నట్లు సమాచారం.

## రాజకీయ జోక్యం తగ్గించాలి

## రియాజ్ అహ్మద్, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి

సింగరేణిలో రాజకీయ జోక్యానికి స్వస్తి పలకాలి. మితిమీరిన రాజకీయ జోక్యం కారణంగా అర్హులైన కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతోంది. కనీస అర్హత లేని జూనియర్లు కూడా సర్ఫేస్ ఉద్యోగాలు అవలీలగా కొట్టేస్తు న్నారు. సంస్థలో పని చేసే కార్మికుల్లో 50 శాతం మంది ఇదే కోవకు చెందిన వారు ఉన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వ్యవస్థలో లోపాలను గుర్తించడం ద్వారా సంస్థ మనుగడకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# జాగ్రత్త... హైదరాబాద్ అభివృద్ధికి అడ్డుపడితే నగర బహిష్కరణ విధిస్తాం: రేవంత్ రెడ్డి హెచ్చరిక



మెట్రో రైలు విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తూ లేఖ పంపించిందన్న రేవంత్ రెడ్డి
కానీ ఒకాయన కాళ్లలో కట్టె పెట్టినట్లుగా ప్రాజెక్టు ఆపాలని చెప్పారని తెలిసిందన్న ముఖ్యమంత్రి
మీకు చేయడానికి చేతకాలేదు... మేం చేసినప్పుడు కాళ్లలో కట్టె పెట్టవద్దని సూచన

జాగ్రత్తగా ఉండండి... హైదరాబాద్ అభివృద్ధికి అడ్డుపడితే నగర బహిష్కరణ విధిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. శనివారం బైరామల్‌గూడ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం అనంతరం ఆయన మాట్లాడుతూ... తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. నిన్న చాంద్రాయణగుట్టలో తాను, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కలిసి మెట్రో విస్తరణకు పునాదిరాయి వేశామని గుర్తు చేశారు. దీనికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తూ లేఖ కూడా పంపించిందన్నారు. పునాదిరాయి వేసి సంతోషంగా అభివృద్ధి చేద్దామనుకుంటే ఒకాయన కాళ్లలో కట్టె పెట్టినట్లుగా... ఇప్పుడు ఆ ప్రాజెక్టును ఆపాలని చెప్పారని తెలిసిందని మండిపడ్డారు. మీకు చేయడానికి చేతకాకపోతే... మేం చేసినప్పుడు కనీసం కాళ్లలో కట్టె పెట్టవద్దని కోరారు.

'ఇది అధికారిక కార్యక్రమం కాబట్టి ఎక్కువ వివరాలు చెప్పడం లేదు. కానీ హైదరాబాద్‌లో మెట్రో విస్తరణకు అడ్డుపడుతున్న వారికి ఈ వేదిక మీదుగా హెచ్చరిక జారీ చేస్తున్నాను... హైదరాబాద్ నగరం అభివృద్ధికి మీరు అడ్డుపడి... కేంద్ర ప్రభుత్వాన్ని ఉసిగొల్పి.. అడ్డుకునే ప్రయత్నం చేయడం మంచిది కాదు. ఇలాంటి పనులు చేసే వారికి హైదరాబాద్ నగర బహిష్కరణ శిక్ష విధించాల్సి వస్తుంది. మీరు జాగ్రత్తగా ఉండండి.. హైదరాబాద్ నగర అభివృద్ధికి సహకరించండి' అని సూచించారు.

ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి శంకుస్థాపన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ రహదారి 44పై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీనిని డబుల్ డెక్కర్ ఆకృతిలో నిర్మిస్తున్నారు.

# జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌ల పదవిల కోసం ముందే కర్చీఫ్

రాజకీయాల్లో పార్టీలు మారడం సర్వసాధారణం.

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్

అయితే గెలిచిన పార్టీలోకి దూకడానికి నాయకులు ముందు వరుసలో ఉంటా రు. విలువల కంటే కూడా మనం అధికారంలో ఉన్నా మా? లేదా అని చూసుకునే వారే ప్రస్తుత కాలంలో ఎక్కువగా అగుపిస్తుం టారు. ఇప్పుడు తెలంగాణలో కూడా అదే జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన తరువాత కాంగ్రెస్‌లోకి వలసల ప్రవాహం పెరిగి పోయింది.

లోకల్ నేతలు అడ్డుకట్ట వేసిన ఆగకుండా ఏదో ఓ సాయంతో పార్టీలో జాయిన్ అవుతున్నారు. మాజీ మంత్రుల నుండి మొదలు కుని సర్పంచ్‌ల వరకు అందరూ కాంగ్రెస్‌లోకి క్యూ కడుతున్నారు.



# తెలుగు రాష్ట్రాలలో మండుతున్న ఎండలు



ప్రజా గొంతుక న్యూస్ /షేక్ షాకిర్ /నల్లగొండ
మార్చి నెల ప్రారంభంలోనే ఎండలు మండిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో రోజు వారీ కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రత లు దాదాపు 4 డిగ్రీల వరకు పెరిగాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల వరకు నమోదయ్యాయి. గత ఏడాది ఇదే రోజు 35 డిగ్రీలుగా ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ఏపీలో పశ్చిమ, దక్షిణ రాయలసీమ ప్రాంతాలు,పశ్చిమ తెలంగాణల్లో ఎండ తీవ్రత అధికంగా ఉంది. మార్చి నుంచి మే వరకు దేశంలోని చాలా ప్రాంతాల్లో కనిష్ఠ, గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని వాతావ రణ శాఖ హెచ్చరిస్తున్నది. ముఖ్యంగా వేడి తీవ్రత గత ఏడాది కంటే ఎక్కువగా ఉండొచ్చని అంచనా వేస్తున్నది.

మార్చి నుంచి మే వరకు జమ్మూకాశ్మీర్, తమిళనాడు మినహా అన్ని ప్రాంతాల్లో హీట్ వేవ్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని సూచిం చింది. ఎల్-నినో ప్రభావంతో ఈ సారి ఎండలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ చెబుతున్నది.

దీని ప్రభావం నిరుడు జూలై నుంచి కొనసాగుతుండగా, వర్షాకాలంలో కరువు వచ్చింది. 2023 ఆగస్టులో వందేండ్లలో ఎప్పుడూ చూడని పరిస్థితి నెలకొ న్నది. గత జనవరిలోనూ వర్షాలు పడలేదు సరి కదా శీతాకాలంలో దేశంలోని పలు రాష్ట్రాలు చలితో వణికిపోయాయి.

ఏప్రిల్ నాటికి ఎల్-నినో ప్రభావం ముగియనున్నదని అమెరికా నేషనల్ ఓషియా నిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ క్లైమేట్ ప్రిడి క్షన్ సెంటర్,ఏఎన్వోఏఏసీపీసీ,తెలిపింది.

# మాజీ ఎమ్మెల్యే నరేందర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ ను కలిసిన కార్పొరేటర్లు



వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 10

నిన్న హైదరాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ ఆధ్వర్యంలో మర్యాదక పూర్వకంగా కలిసిన డిప్యూటీ మేయర్ రిజ్వానా శమిమ్ మాసూద్, కార్పొరేటర్లు మారుపల్ల రవి, పల్లం పద్మరవి,సిద్ధం రాజు, గందె కల్పననవీన్, బోగి సువర్ణ సురేష్.

# కాకతీయ సమగ్ర చరిత్ర పుస్తకాన్నీ ఆవిష్కరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



వరంగల్ జిల్లా మార్చి 10

హనుమకొండ జిల్లాలోని వేయి స్తంభముల దేవాలయంలో గతంలో శిథిలావస్థలో ఉన్నటువంటి కళ్యాణ మండపాలు కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి 15 కోట్లు మంజూరు చేయించి కళ్యాణమండపం పురం నిర్మాణం చేయించినారు ఇట్టి కార్యక్రమంలో భాగంగా చరిత్రను ఒక సంపుటిగా కాకతీయ సమగ్ర చరిత్ర అని పుస్తకాన్ని వారిచ్చే ఆవిష్కరించడం జరిగింది1982లో స్త్రీ జీవితాలు పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది అలాగే ఊరి కొయ్యలు. నా ఆవేదన.

అయోధ్య సమయంలో అద్వానీ రథయాత్రను ఇది జాతి సమైక్యత యాత్ర అని ఆనాటి వరంగల్ వాణి అనే పేపర్లో పూర్తి వ్యాసం కూడా రాయడం జరిగింది అలాగే మన మహానగరంలో ఈ వరంగల్ పట్టణంలో అనేక సమస్యలపై వ్యాసాలు ఉద్యమాలలో పాల్గొనడం జరిగింది అని రచయిత సేకరణ రావుల సుదర్శన్ తెలియజేసారు